ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

బుధవారం, డిసెంబర్ 17, 2025

సంపుటి - 22 | పేజీలు -12 + 8
సంచిక 86 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పరకామణి లెక్కింపు ఇంకా

## పాతపద్ధతేనా?

- ఆధునీకరణ దిశగా సాగాలి... ఎఐ వినియోగం చేపట్టండి
- ఎపి హైకోర్టు కీలక సూచనలు




టీటీడీ పరకామణి లెక్కింపును ఆధునీకరించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఆధునికకాలంలో కూడా పాతపద్ధతిలో లెక్కింపు సరికాదని తెలిపింది. పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది.

సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు

## భారత పాస్‌పోర్టు

అతను హైదరాబాద్ వాసిగా పేర్కొన్న పోలీసులు

స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలో నివాసం



వివరాలు 2లో..

పేదలఅకు అండగా

## సిఎం రిలీఫ్ ఫండ్

మంత్రి అనగాని సత్యప్రసాద్



*ఆర్థికంగా వెనకబడిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని తెదేపా కార్యాలయంలో 41 మందికి రూ.86 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు.*


పోలీసులకు చిక్కిన

## 17మంది మావోలు

పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?



**ఆదిలాబాద్, (నినాదం):** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది.



ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల

# సాధన

### వైద్యారోగ్య రంగంలో ప్రమాణాలకు పెద్దపీట

- ప్రజల జీవన ప్రమాణ్యాలు పెంచే యత్నం
- సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు

వైద్యా ప్రముఖులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

**వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల ద్వారా అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు.**

**అమరావతి (నినాదం):** ఆరోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉందని అన్నారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య రంగంలో అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరులకు సంబంధించిన డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశామన్నారు. రియల్ టైమ్‌లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ద్వారా ఇంటిగ్రేట్ చేస్తున్నామని చెప్పారు. వివిధ అంశాల్లో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి

▸▸వివరాలు 2లో

ఆరోగ్య వ్యవస్థలో

## మార్పులకు యత్నం

- నిపుణుల ఆలోచనలకు అనుగుణంగా మార్పులు
- మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి (నినాదం):** రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలో మార్పు తీసుకురావడం జరుగుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 10 వ్యాధులను మ్యాపింగ్ చేసి ఎక్స్‌పర్ట్స్ ఆలోచనలకు అనుగుణంగా ట్రీట్‌మెంట్ చేయటం జరుగుతుందని వెల్లడిరచారు. జాతీయ, అంతర్జాతీయ ఎక్స్‌పర్ట్స్‌తో ఉండే శాస్త్రవేత్తలు ఈ గ్రూప్‌లో ఉన్నారని తెలిపారు. దేశ విదేశాలలో ఉన్న ఈ సైంటిస్ట్‌లు వర్చువల్ విధానంలో మొదటి సమావేశానికి హాజరయ్యారన్నారు. వ్యక్తిగత చికిత్స అందించేందుకు ప్రతిష్టాత్మకంగా

▸▸వివరాలు 2లో

గాంధీ అన్నా.. పేదలన్నా

## మోడీకి న చ్చదు

- నరేగా రద్దుతో పేదల ఉపాధికి పెద్ద దెబ్బ
- ఉద్యోగాలు ఇవ్వకుండా..ఉపాధి కూడా ఎత్తేస్తారా
- కేంద్రం తీరుపై మండిపడ్డ విపక్షనేత రాహుల్
- పార్లమెంట్ వరకు నిరసనలు తెలుపుతామని వెల్లడి

**న్యూఢిల్లీ, (నినాదం):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాలు

▸▸వివరాలు 2లో



### నరేగా రద్దు.. పార్లమెంటు ముందుకు కొత్త చట్టం

- వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్
- బిల్లుపై భగ్గుమన్న విపక్ష సభ్యులు. డియం వద్ద నిరసన

ప్రభుత్వ తీరుకు నిరసనగా విపక్ష సభ్యుల వాకౌట్

ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ

## బాబు ఆలోచన

- మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభం
- ఏవియేషన్ అభివృద్ధి ఘనత ప్రధాని మోడీదే
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

విశాఖ ప్రపంచానికే కేంద్రంగా తయారవుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు నుంచి పుట్టినది ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అని చెప్పకొచ్చారు. మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభమవుతుందని.. మరో నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తామని వెల్లడించారు.



వివరాలు 2లో..

**అమరావతి (నినాదం):** ప్రస్తుతం ఏవియేషన్ బాగా ప్రాచుర్యం పొందుతోందన్నారు. మనదేశంలో ఏవియేషన్ అభివృద్ధి చెందుతుందంటే ఈ ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని తెలిపారు. ప్రతి ఏటా 12 శాతం గ్రోత్ రేట్‌తో ఏవియేషన్ రంగం ఎదుగుతోందన్నారు.

వైసిపి కోటి సంతకాల

## సేకరణ బూటకం

- పిపిపి మోడల్‌తో 250 సీట్లు పెంచుకునే అవకాశం
- పార్లమెంటరీ స్టాండిగ్ కమిటీ సూచనలు కూడా చేసింది
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



వివరాలు 2లో..

**విజయవాడ, (నినాదం):** వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ నాటకమంతా ఒక బూటకమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభివర్ణించారు. మెడికల్ కాలేజీల నిర్మాణా నికి.. ప్రవేటీకరణకు ఉన్న వ్యత్యాసాన్ని సైతం గుర్తించకుండా దుష్ప్రచారం చేస్తోందంటూ వైసీపీపై ఆయన నిప్పులు చెరిగారు.

మోడీతో భేటీ అంశాలు

## బయటకు ఎలా వచ్చాయి?



ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా

**న్యూఢిల్లీ, (నినాదం):** తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపేతంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే.

## కొత్త సర్పంచ్‌లు... గ్రామాభివృద్ధిలో దూకాలి



- పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి
- రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి
- సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సిఎం భట్టి

దాడులపై మౌనం వహిస్తే

## ప్రతిదాడులు తప్పవు

- గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది
- కామారెడ్డి జిల్లా బాధితులకు కెటిఆర్ పరామర్శ

గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు.



**హైదరాబాద్, (నినాదం):** ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చినట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే



## హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

- అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం
- ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సిఎం రేవంత్ వినతి

# ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ బాబు ఆలోచన

సాధారణ వ్యక్తి విమానంలో ప్రయాణం చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని తెలిపారు. భవిష్యత్‌లో ఎయిర్ క్రాఫ్ట్ సంఖ్య ఎనిమిది వేలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏవియేషన్ విశ్వవిద్యాలయాలకు జీఎంఆర్ ` మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ కేంద్రంగా ఉంటుందని కేంద్రమంత్రి చెప్పారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ కోసం ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వస్తారన్నారు. ఉత్తరాంధ్రలో పూసపాటి కుటుంబం ఉండడం అందరి అదృష్టమన్నారు. కోట్ల విలువచేసే భూమిని పూసపాటి కుటుంబం విద్యకు ఇస్తున్నారని తెలిపారు. ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీకి 136 ఎకరాల భూమిని ఇచ్చారని అన్నారు. భవిష్యత్ తరాలకు ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విమానయాన రంగంలో ట్రైనింగ్ కెపాసిటీ ఇంకా పెరగాల్సి ఉందని.. దీనికి జీఎంఆర్ ` మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వచ్చే

నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్` మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించాలనుకున్నామని.. కానీ ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా ప్రభుత్వం నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరం`విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు చేయనుంది. గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, జీఎంఆర్ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు ఈ ప్రాజెక్టులో కీలకం కానున్నారు. దీనికి జీఎంఆర్`మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్ట్‌గా నామకరణం చేశారు.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన

పెట్టాలని సూచించారు.వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలన్నారు. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. రోగం వచ్చిన తర్వాత తీసుకునే జాగ్రత్తల కంటే ఆ జబ్బు రాకుండా ముందస్తుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ టెక్నాలజీస్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా వైద్యారోగ్యంపై వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి ఎక్స్‌పర్ట్ గ్రూప్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ ప్రమాణాలు తీసుకుని రావాలన్నదే తమ లక్ష్యమని స్పష్టంచేశారు. సామర్ధ్యాల పెంపుతో పాటు ప్రజలకు అత్యున్నత సేవలు అందాలన్నారు. క్వాంటం, ఏఐతో రియల్ టైమ్ డేటా విశ్లేషణ లాంటి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందాలని చెప్పారు. ప్రస్తుతం ఏఐ ద్వారా నాలెడ్జి వ్యవస్థీకృతం అయ్యిందన్నారు. గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించేలా ప్రస్తుతం అంతా సామర్ధ్యాలను పెంచుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగా... అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంలో యూఎస్ ఏఐడీఎస్ ప్రతినిధి పీటర్ పాయిట్, డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్, ఎఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ ప్రతినిధి ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, ఆర్తి అహుజా, రిజ్వాన్ కొయిటా, శ్రీకాంత్ నాదముని, గగన్ దీప్ కాంగ్, మార్గరెట్ ఎలిజిబెత్, నిఖిల్ టాండన్, ఇతర వైద్య నిపుణులు ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య వ్యవస్థలో మార్పులకు యత్నం

ఈ ఎక్స్‌పర్ట్స్ గ్రూప్ పనిచేస్తుందని అన్నారు. ఆరోగ్య వ్యవస్థని పటిష్టత చేసే యోచనలో ముందుకి వెళ్తున్నామని వెల్లడిరచారు. రాబోయే రోజుల్లో ఫీల్డ్ విజిట్ చేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇక.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణపై మంత్రి స్పందించారు. కోటి సంతకాల రాద్ధాంతం మొదలైందని.. ఇది కోడి గీతల కార్యక్రమం అంటూ ఎద్దేవా చేశారు. సుపరిపాలన యాత్రలో ఎవరు కూడా కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొనలేదని తెలియజేశారు. లక్షల మందిలో కనీసం ఒక్కరు కూడా సంతకం చేసిన దాఖలు లేవన్నారు. గ్రామ, పట్టణ, కళాశాలలో కానీ పేదలలో ఎలాంటి చర్చ లేదన్నారు. కార్యకర్తలకు సంతకాలు పెట్టి చేతులు వాసిపోతున్నాయని ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈరోజు సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారు. ఈ సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కోటి సంతకాల సేకరణ బూటకం

ఈ పీపీపీ విధానం వల్ల కలిగి ప్రయోజనాలను ఆయన సోదాహరణగా వివరించారు. ఒక్కో మెడికల్ కాలేజీలో 250 యూజీ సీట్లు పెంచుకునే వెసులుబాటు ఉందని తన నివేదికలో పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీ స్పష్టం చేసిందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల వ్యవహారంలో పీపీపీ విధానంలో వెళ్లాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. ఆ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. అలాంటి వేళ పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై పార్లమెంట్ స్థాయి సంఘం పలు సిఫార్సులు చేసింది. దీనిపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం విజయవాడలో స్పందించారు. ఈ సిఫార్సులు వైసీపీకి చెంపపెట్టు అని ఆయన స్పష్టం చేశారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో.. ఎక్కువ మందికి వైద్య విద్య అందించాలంటే ఈ విధానం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై హైకోర్టు సమర్థించినా ప్రతిపక్ష నేతల్లో మార్పు కనిపించక పోవడం దురదృష్టకరమని చెప్పారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఎక్కడైనా చర్చకు తమ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైసీపీ నేతలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టడం ద్వారా వైద్య విద్య మెరుగుపడటంతోపాటు నిరుపేదలకు మెరుగైన వైద్యం సాయం అందించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదనంగా 220 సీట్లు రాష్ట్రంలో పెరగడంతో పాటు, 110 సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలో పెరగనున్నాయన్నారు. వైసీపీ పాలనలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ. 8,400 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా.. కేవలం రూ.1,451 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి చేతులు దులుపుకున్నారని వివరించారు. 151 సీట్లతో ప్రజలు అధికారం కట్టబెడితే, 17 మెడికల్ కాలేజీలు నిర్మించలేని.. మీరు నేడు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అంటూ వైసీపీ నేతల వైఖరిని ఆయన ఎండగట్టారు. రానున్న రెండేళ్లలో కాలేజీ నిర్మాణాలు పూర్తి చేసి, రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 1750 సీట్లు పొందేందుకు వెసులుబాటు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వమే వైద్య కళాశాలలు, ఆసుపత్రుల యాజమాన్యాన్ని కొనసాగిస్తుందని.. ప్రవేట్ భాగస్వామి కేవలం మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణలో సహాయం అందిస్తుందని ఆయన వివరించారు. సామాన్య ప్రజల విషయం పక్కన పెడితే, మీరు చేస్తున్న నిరసనలకు కనీసం వైసీపీ కార్యకర్తల నుంచి కూడా స్పందన కరువైందని అన్నారు.

## గాంధీ అన్నా.. పేదలన్నా మోడీకి న చ్చదు

ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజావ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాలకు అవమానమని అన్నారు. గ్రామీణ కుటుంబాలకు ప్రతీ ఏడాది 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని అందించే పథకాన్ని రద్దు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోందని మండిపడ్డారు. కేంద్రం కొత్తగా రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ బిల్లు, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవని, మహాత్మాగాంధీ ఆలోచనలు, పేదల హక్కులు నచ్చవని ఎక్స్‌లో ఆరోపించారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రోడ్ల నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాయని ఆయన అన్నారు. కొత్త బిల్లు మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానమని, నిరుద్యోగం ద్వారా భారత దేశ యువత భవిష్యత్తును నావనం చేసిన తర్వాత, మోడీ ప్రభుత్వం ఇప్పుడు గ్రామీన పేదల జీవనోపాధిని లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో తీసుకువచ్చింది.

### నరేగా రద్దు.. పార్లమెంటు ముందుకు కొత్త చట్టం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ఎంజీ నరేగా రద్దుపై పార్లమెంటులో తీవ్ర గందరగోళం చెలరేగింది. నరేగా రద్దును నిరసిస్తూ విపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. ఇది గాంధీని అవమానించడమేనని అన్నారు. నరేగా స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన 'వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) (వీబీ`జీ రామ్ జీ) బిల్లు` 2025'ను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇది ఎంజీ నరేగా చట్టాన్ని బలహీనపర్చడమేనని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాల పేర్లను మార్చడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న పని. అయినా కేంద్రం మారుస్తూనే ఉంది.

## సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు భారత పాస్‌పోర్టు

**హైదరాబాద్, (నినాదం):** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడిరచింది. ఇక్కడే బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ సంబంధాలు ఉన్నాయని, ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడని తెలిపింది. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబ సభ్యులు తెలిపారని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడిరచింది. సిడ్నీలోని బోండీ బీచ్‌లోఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు. దాడికి ముందు నవంబర్‌లో తండ్రీకొడుకులు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చారు. అక్కడ ఐఎస్‌ఐఎస్`సంబంధిత ప్రాంతాల్లో శిక్షణ తీసుకున్నారనే అనుమానాలు ఉన్నాయి. వారి వాహనంలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు,

హోమ్‌మేడ్ ఐఎస్‌ఐఎస్ జెండాలు లభ్యమయ్యాయి. దాడి ఐఎస్‌ఐఎస్ భావజాలం ప్రేరేపితమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ ఘటనపై భారత నిఘా సంస్థలు సాజిద్ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నాయి. విషయం తెలిసిన హైదరాబాద్‌లోని అతడి బంధువులు షాక్‌కు గురయ్యారు. దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, తండ్రి చనిపోయిన సమయంలో భారతదేశానికి సాజిద్ రాలేదని పోలీసులు చెప్తున్నారు.సాజిద్ అక్రమ్ ఐఎస్‌ఐఎస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు కుటుంబ సభ్యులకు తెలియదని పోలీసులు అంటున్నారు. సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ ఉగ్రవాదం వైపు వెళ్ళడానికి స్థానిక ప్రభావం లేదని గుర్తించారు. 1998 సమయంలో సాజిద్ అక్రమ్ పై భారతదేశంలో ఎటువంటి కేసులు లేవని పోలీసులు అంటున్నారు.

## హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడిరచారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి

ఖమ్మం: కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడిరచారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు.

ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

## కెసిఆర్ వచ్చినా..కెటిఆర్ పాదయాత్ర చేసినా ఏం లాభం

### తెలంగాణలో బిఆర్ఎస్‌కు కాలం చెల్లిందన్న ఆది శ్రీనివాస్

హైదరాబాద్: కెసిఆర్ బయటకు వచ్చినా..కెటిఆర్ పాదయాత్ర చేసినా ఉపయోగ మేమిటని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వచ్చినా చేసేదేమీ లేదన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేసి ఏం సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో చేయనిది సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లలో చేశారని.. పాదయాత్ర చేస్తే కేటీఆర్‌కు ఈ విషయం అర్థమవుతుందన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌పై ఆది శ్రీనివాస్ నిప్పులు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫారం ఇచ్చినా కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎందుకు ఓడిపోయారంటూ సందేహం వ్యక్తం చేశారు. కేటీఆర్ తొలిసారి 171 ఓట్ల మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారని.. కానీ తాను మొదటిసారి 14,561 ఓట్లతో విజయం సాధించానని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. తండ్రి చాటు బిడ్డగా కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను కష్టపడి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అయితే కేసీఆర్ మనవడు అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యారని.. కానీ రేవంత్ మనవడు ప్రయివేట్ కార్యక్రమానికి వచ్చారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వివరించారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. మూడు దశల్లో జరుగుతున్నాయి. రేపటితో అంటే డిసెంబర్ 17వ తేదీ మూడో దశతో ఈ ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. అయితే రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొన్ని స్థానాలను గెలుచుకుంది. ఈ ఫలితాలు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేస్తున్నాయని కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు. రోవైపు డిసెంబర్ 19వ తేదీన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయలని హామీలు, తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలు, ఏపీ ప్రభుత్వం చేపట్టనున్న పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్ట్ అంశం, తెలంగాణలో ప్రాజెక్ట్ అంశాలను కేసీఆర్ ప్రస్తావించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు తెలంగాణలో పాదయాత్ర చేపట్టనున్నట్లు కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు.

## పరకామణి లెక్కింపు

# ఇంకా పాతపద్ధతేనా?

**అమరావతి (నినాదం):** ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది. కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురయితే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హైకోర్టు తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడిరచింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. టీటీడీలో ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం తగదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ క్రమంలోనే ఇరుపక్షాల న్యాయవాదులకు ఏపీ హైకోర్టు పలు సూచనలు చేసింది.

## దాడులపై మౌనం వహిస్తే

# ప్రతిదాడులు తప్పవు

పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదని హెచ్చరించారు. భారతి, బాలరాజులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదుచేయాలన్నారు. ఆస్పత్రిపాలైన వారి కుటుంబాని ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేండ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తకలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. సూర్యాపేట, నల్లగొండలో బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేసి మూత్రం తాగించారన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు, ఇంకో బీసీ సోదరుడి భార్య నామినేషన్ వేస్తే, అతడిని కిడ్నాప్ చేసి కోమటిరెడ్డి అనుచరులు చిత్ర హింసలు పెట్టారన్నారు. ఇన్ని అరాచకాలు జరిగినా పోలీసులు ఇప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ గుర్తుపెట్టుకుంటున్నామని, పోలీసులు డ్యూటీ సరిగ్గా చేయకపోతే తామే డ్యూటీ చేస్తామన్నారు. దాడికి ప్రతిదాడి అనే పరిస్థితే వస్తే తాము కూడా తిరగబడతామన్నారు. కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్ర గాయాల పాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భారతి, బాలరాజ్ కుటుంబానికి, ఇతర కార్యకర్తలకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను పార్టీనే భరిస్తుందని చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని.. దాడికి తెగబడ్డ కాంగ్రెస్ గూండాలను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే డీజీపీ, ఎస్పీ కార్యాలయాల ముట్టడికైనా పిలుపునిస్తామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పారు. సీఎం తన భాషతో కార్యకర్తలను రెచ్చగొట్టడం మానుకోవాలని, జరగబోయే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

## మోడీతో భేటీ అంశాలు

# బయటకు ఎలా వచ్చాయి?

ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని [illegible]ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పేదలఅకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్

**బాపట్ల, (నినాదం):** ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.10 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఏ పేదవాడికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందలేదన్నారు. కోటి సంతకాలంటూ వైకాపా నేతలు నాటకాలు మొదలుపెట్టారని మంత్రి విమర్శించారు. రెండేళ్లలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తి చేయలేదన్నారు. జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ.. మెడికల్ కాలేజీలపై లేదని విమర్శించారు. 2019`24లో రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ఉందని చెప్పారు. రానున్న రోజుల్లో విశాఖ ఐటీ హబ్‌గా మారుతుందన్నారు.

# కొత్త ఏడాదిలో ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి ప్రారంభం

## జనవరి నాటికి ధంసలాపురం ఆర్‌ఓబీ పూర్తి చేయాలి: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్16: (నినాదం)**

కొత్త సంవత్సరంలో ఖమ్మం–దేవర పల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రావాలని జిల్లా కలెక్టర్ అ నుదీప్ దురిశెట్టి ఆదేశించారు.జన వరి నాటికి ధంసలాపురం రైల్వే ఓ వర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మంగళ వారం ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప నులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖమ్మం ఎంట్రీ–ఎగ్జిట్ పా యింట్లు, మున్నేరు బ్రిడ్జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతం చేయాలనిఆదేశించారు. ఖమ్మం ప్రజలతో పాటు ప్రక్క రా ష్ట్రాల వారికి ఈ జాతీయ రహదా రి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైల్వే శాఖతో సమన్వ యం చేసుకొని ఆర్‌ఓబీ, కాంక్రిట్ వాల్ పనులు పూర్తి చేయాలని, ర హదారి నిర్మాణంలో భద్రతా ప్రమా ణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాల రాకపో కలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ సర్వీస్ రోడ్లు, ధం సలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జా తీయ రహదారి పనులకు సంబం ధించి పెండింగ్ భూసేకర ణను నిరం తరం పర్యవేక్షిస్తూ వేగవంతం చే యాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ తనిఖీలో నేషనల్ హైవే పీడీ దివ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అర్బ న్ తహసీల్దార్ సైదులు తదితర అధికారులు పాల్గొన్నారు.





# ఖమ్మంలో పరిశ్రమల విస్తరణకు క్షేత్రస్థాయి కార్యాచరణ

## రఘునాథపాలెం మండలంలో టిజిఐఐసి భూములను పరిశీలిం చిన కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం):**

ఖమ్మం జిల్లాలో పరిశ్రమల విస్తరణ కు క్షేత్రస్థాయి కార్యాచరణ చేపట్టి నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం రఘు నాథపాలెం మండలం జింకల తం డా, పువ్వాడ నగర్ పరిధిలో తెలం గాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక వస తుల అభివృద్ధి సంస్థ (టిజిఐఐసి) కు కేటాయించిన భూములను జి ల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశ్రమల స్థాపనకు భూమి అనుకూలత, రహదారి అనుసం ధానం, మౌలిక సదుపాయాల ల భ్యత వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టిజిఐఐసికి కేటాయించిన భూముల విస్తీర్ణం, సరిహద్దులు స్పష్టంగా గుర్తించేం దుకు సేత్వార్, కాస్రా, నక్షా మ్యా ప్‌ల ఆధారంగా సమగ్ర సర్వే నిర్వహించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.భూముల విని యోగంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖ మ్మం జిల్లాను పరిశ్రమలకు అనుకూల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసు కుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడీ సాయినాథ్, పరిశ్రమల శాఖ జీఎం సీతారాం నాయక్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, రఘునాథ పాలెం మండల తహసీల్దార్ శ్వేత, సంబం ధిత శాఖల అధికారులు తదిత రులు పాల్గొన్నారు.




# ఇల్లందులో విచిత్ర దొంగతనం

## నూతన ఇంటికి బిగించిన తలుపులు ఇతర వస్తువులు చోరీ

**ఇల్లందు డిసెంబర్ 16(నినాదం)**

నూతనంగా నిర్మించిన ఇంట్లో సోమవారం అర్ధరాత్రి దొంగలు చొరబడి ఇంటికి బిగించిన నూతన టేకు తలుపులు, ఫ్యాన్లు, పంపు మోటారు, సింకులు, వాష్ బేసిన్లు, విద్యుత్ బల్బులు, ఇతర వస్తు సామాగ్రిని దోచుకెళ్లిన సంఘటన మండలంలోని పాత రొంపేడు చెక్ పోస్ట్ వద్ద చోటుచేసుకుంది. ఈ విచిత్ర దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలను బాధితుడు వేములపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగినైన తాను ఇటీవల నూతనంగా చెక్ పోస్ట్ సమీపంలో ఇంటి నిర్మాణం చేపట్టి రెండు రోజుల క్రితం గృహప్రవేశం చేసినట్లు తెలిపారు. ఇంటికి తాళాలు వేసుకొని మరో ఇంటి వద్దకి వెళ్ళామని అయితే మంగళవారం ఉదయం 10:30 గంటలకు నూతనంగా నిర్మించిన ఇంటికి వచ్చి చూడగా ఇంటికి బిగించినటువంటి మూడు దర్వాజాలకు



చెందిన టేకు తలుపులు ఇంట్లో కొన్ని గదుల్లో ఉన్నటువంటి విద్యుత్ ఫ్యాన్లు, బాత్రూం ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సింక్లు వాష్ బేసిన్లు పంపు మోటారు విద్యుత్ బల్బులను ఎత్తుకెళ్లారని వాపోయారు వీటి విలువ సుమారు రూ 3.50 లక్షలకు పైగా ఉంటుందన్నారు. ఈ విషయమే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా గతంలో ఎక్కడ కనివిని ఎరుగని రీతిలో దొంగలు ఇంటికి బిగించినటువంటి తలుపులను ఇతర వస్తువులను ఎత్తుకెళ్లడం ఆశ్చర్యానికి గురి చేసిందని స్థానికులు వాపోయారు. దీన్నిబట్టి చూస్తే దొంగలు చోరీ సమయంలో ఎలాంటి వస్తువులైన ఎత్తుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుందని ఈ తరహా దొంగతనాలు ప్రజలను ఒకింత భయాందోళన గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.


# అరెంపులలో కాంగ్రెస్ ప్రభంజనం

- సర్పంచ్ బండి సతీష్ ను అభినంధించిన పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్.. దయకర్ రెడ్డి
- ఇది సమిష్టి విజయం బండి సతీష్

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 16:(నినాదం)**

ఖమ్మం రూరల్ మండలం అరెంపు ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బండి సతీష్ కాంగ్రెస్ పార్టీ తరు పున పోటీ చేసి సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ఆయన ప్రజల మద్దతు తో 684 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయంసా ధించారు.మంగళవారం బండి సతీష్ తన వార్డు సభ్యులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా దయాకర్ రెడ్డి సతీష్, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరిం చి హృదయపూర్వకంగా అభినం దించారు. ఈ సందర్భంగా దయా కర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఘన విజయం పాలేరు నియోజకవర్గా నికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గర్వ కారణమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సేవలో బండి సతీష్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అంత కుముందు, అరెంపుల గ్రామం నుంచి పెద్ద ఎత్తున నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బండి జగదీష్, చింతమళ్ళ రవికుమార్, మోత్కూరి కృష్ణ,వెంకన్నతో పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.








# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు రండి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో

**కొత్తగూడెం, డిసెంబర్16(నినాదం)**

ఈ నెల 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్ రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.




# బోదులబండ సర్పంచ్ విజయం పాలేరుకు గర్వకారణం దయాకర్ రెడ్డి

**పాలేరు డిసెంబర్ 16 ( నినాదం)**

నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కట్టెకోల నాగార్జున మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి నాగార్జునను శాలువాతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు. ఇప్పటివరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా 1505 ఓట్ల మెజారిటీ సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో నాగార్జున నిరూపించారని దయాకర్ రెడ్డి ప్రశంసించారు.ఈ ఘన విజయం పాలేరు నియోజకవర్గానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గర్వకారణమని తెలిపారు. గ్రామాభివృద్ధి,ప్రజాసేవలో నాగార్జున ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడాలి గోవింద్ రావు,మీసా నాగేశ్వరరావు,మీసా ముత్తయ్య,పొట్టపింజర రవి,ఎస్.కె.ఖాజామియా, అహ్మద్,అనంతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

**ఖమ్మం, డిసెంబర్ 16(నినాదం ):**



గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని ఖమ్మం నియోజవర్గ పరిధిలోని మండల కేంద్రమైన రఘునాథపాలెం గ్రామ సర్పంచ్ గాజుల కృష్ణారావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవ సర్పంచ్ గా, ఎన్నిక అయ్యే విధంగా గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు పెద్దలు కలిసి తన పేరును ప్రతిపాదించడం నా అదృష్టమని అన్నారు. వారి అదృష్టం మేరకు తాను 20న సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేస్తున్న అని అన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా తాను గ్రామ అభివృద్ధి కోసమే కృషి చేస్తారని కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకార తో గ్రామంలో కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు కోసం తాను దృష్టి సాధిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకుల పెద్దలతో చర్చించి గ్రామ అభివృద్ధి కోసం నిధుల సేకరణలో ముందు ఉంటానని అన్నారు.

# అందరి సహకారంతో గ్రామంలో మౌలిక వసతులపై దృష్టి సారిస్తాం

**ఖమ్మం, డిసెంబర్ 16(నినాదం ):**



గ్రామంలో కావలసిన మౌలిక వసలత పై దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని కోయచిలక గ్రామ ఉపసర్పంచ్ మేళ్లచెరువు హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆయన తన నివాసం లో మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ద్వారా గ్రామానికి కావలసిన నిధులు సమకూర్చుకుంటామని అన్నారు. గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు సహాయ సహకారాలు, సలహాలు తీసుకొని గ్రామ అభివృద్ధిని కోరుకుంటూ నూతన పాలకపక్షం పనిచేస్తుందని అన్నారు.

# దొడ్డి కొమురయ్యనగర్ లో మంచినీటి సమస్య పరిష్కరించాలి

## అడిషనల్ కమిషనర్ కు సిపిఎం నగర కమిటీ వినతి

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం):**



నగరంలోని 10 వ డివిజన్ లోని దొడ్డి కొమురయ్య కాలనీలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నగర కార్యదర్శి బెజగం సుజాత ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బెజగం సుజాతమాట్లాడుతూ ... దొడ్డి కొమురయ్య నగర్ లో నివసిస్తున్న వారికి ప్రభుత్వం బోరు వేసిమంచినీటి సౌకర్యం కలిపేయడం జరిగింది అదేక్రమంలో అక్కడ ఉంటున్న గల్లీ లీడర్ గా చలామణి అవుతున్న కొంతమంది నెలకు వంద రూపాయలు ఇవ్వాలని రిపేర్ డబ్బులు 200 రూపాయలు వసూలు చేస్తూ పేదలపైదౌర్జన్యాలు దాడులు చేస్తున్నారు కావున కార్పొరేషన్ అధికారులు వారిపై దృష్టి పెట్టి వారిని ప్రజల పైన దాడులు ధైర్యం చేయకుండా పరిష్కారం చేయాలని కోరారు. లేదంటే రేపు రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు. మంగళ్ బాయ్, రజియా, లక్ష్మి భాయ్, రేష్మ, సరో బాయ్, రబ్బాని, ఆసియా , అనూష బాయ్, ఆశ తదితరులు పాల్గొన్నారు.

# తుది దశ పంచాయతీ ఎన్నికలకు భద్రత కట్టుదిట్టం

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి: ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్16(నినాదం)**



జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రోహిత్ రాజు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మూడో విడుతలో సమస్యాత్మక,సెన్సిటివ్,హైపర్ సెన్సిటివ్,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలింగ్ సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా,గొడవలు,సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వారిని వదిలే ప్రసక్తే లేదని,వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.ఎన్నికల సమయంలో కేసులు నమోదయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు.జిల్లా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఊరేగింపులకు,ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలియజేశారు. మూడో విడుతలో మొత్తం 249 పోలింగ్ స్థానాలలోని 1288 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1288 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు–619, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు–134,అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు–168,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు–184,మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు–183 లను గుర్తించినట్లు తెలిపారు.

# సింగరేణి సీఎండీగా డి.కృష్ణ భాస్కర్ బాధ్యతల స్వీకరణ




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్16(నినాదం)**

సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ ఎన్. బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు. డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీ గానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గానూ వ్యవహరించారు.

# రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి

## సమీక్షా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం)**



నిజామాబాద్ నగరంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే ఇటీవల టి యు ఎఫ్ ఐ డి సి ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించేందుకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సుభాష్ నగర్ లోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన అధికారులతో మాట్లాడుతూ నగరంలోని రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు, టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా చేపడుతున్న పనుల నాణ్యత, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పురోగతిపై ఎమ్మెల్యే అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దే బాధ్యత నియోజకవర్గానికి చెందిన ప్రతి ఒక్క అధికారి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, మున్సిపల్ ఈ.ఈ సుదర్శన్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ డి ఈ ప్రవీణ్, పబ్లిక్ హెల్త్ అధికారి డి ఈ నాగేశ్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ అధికారి ఏఈ శివకృష్ణ , మున్సిపల్, ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అతిరుద్ర, మహా చండి, కోటి కుంకుమార్చనకు ఆహ్వానం

**ఆర్మూర్, డిసెంబర్ 16 (నినాదం)**

హైదరాబాద్ మహానగరంలో జనవరిలో జరిగే అతిరుద్ర, మహా చండి, కోటి కుంకుమార్చన కార్యక్రమానికి విచ్చేయాలంటూ ఆర్ఎస్ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు, ముస్లిం మంచ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఇంద్రేష్ కుమార్ ను, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు శ్రీమతి గీతా మూర్తి మహోన్నత కార్యక్రమానికి హాజరు కావాలంటూ, తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పాసర్ల పాటి శ్రీనివాస్ బంగారయ్య శర్మ కలిసి ఆహ్వాన పత్రిక అందించి మహోన్నత కార్యక్రమానికి హాజరు కావాలంటూ విన్నవించారు.




# పంచాయతీలలో ఆదర్శమైన పాలన అందించాలి

## మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

**పాలేరు డిసెంబర్ 16 ( నినాదం)**

నేలకొండపల్లి మండలం నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలు ఆదర్శవంతమైన పాలన ను అందించాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకరెడ్డి సూచించారు. మండలం లోని వివిధ పంచాయతీల,నూతన పాలకవర్గాల సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.సర్పంచ్లు,వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి ప్రత్యేక చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. పంచాయతీలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో గ్రామాలను,మరింత అభివృద్ధి చేసేందుకు కార్యచరణ ను రూపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొడాలి. గోవిందరావు,పంచాయితీలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు,కష్టపడ్డ ప్రతి ఒక్కరక ధన్యవాదాలు తెలిపారు.మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు కార్యచరణ ను రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, కోనాయిగూడెం మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయ్. చెరుకుపల్లి ఉపేందర్, కొత్తపల్లి ఆనందరావు, మందడి నాగశ్రీను, చెరుకుపల్లి.రాజేష్,తోట చలపతి,పాకనాటి సంగీత, మేకల ఆర్జున్.పిచ్చయ్య, తోట సురేష్. నాగేశ్వరరావు, కనకభాస్కర్,పరిమి మాధవి,శంకర్రెడ్డి,తిగుళ్ల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన

**వైద్యారోగ్య రంగంలో ప్రమాణాలకు పెద్దపీట**

**ప్రజల జీవన ప్రమాణాలు పెంచే యత్నం**

**సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు**

**వైద్యా ప్రముఖులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్**



**అమరావతి, డిసెంబర్16(నినాదం):** వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల ద్వారా అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉందని అన్నారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య రంగంలో అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరులకు సంబంధించిన డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశామన్నారు. రియల్ టైమ్‌లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ద్వారా ఇంటిగ్రేట్ చేస్తున్నామని చెప్పారు. వివిధ అంశాల్లో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ ÷నాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలన్నారు. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. రోగం వచ్చిన తర్వాత తీసుకునే జాగ్రత్తల కంటే ఆ జబ్బు రాకుండా ముందస్తుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ టెక్నాలజీస్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా వైద్యారోగ్యంపై వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి ఎక్స్‌పర్ట్ గ్రూప్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ ప్రమాణాలు తీసుకుని రావాలన్నదే తమ లక్ష్యమని స్పష్టంచేశారు. సామర్థ్యాల పెంపుతో పాటు ప్రజలకు అత్యున్నత సేవలు అందాలన్నారు. క్వాంటం, ఏఐతో రియల్ టైమ్ డేటా విశ్లేషణ లాంటి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందాలని చెప్పారు. ప్రస్తుతం ఏఐ ద్వారా నాలెడ్జి వ్యవస్థీకృతం అయ్యిందన్నారు. గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించేలా ప్రస్తుతం అంతా సామర్థ్యాలను పెంచుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగా... అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంలో యూఎస్ ఏఐడీఎస్ ప్రతినిధి పీటర్ పాయిట్, డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్, ఎఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ ప్రతినిధి ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, ఆర్తి అహుజా, రిజ్వాన్ కొయిటా, శ్రీకాంత్ నాదముని, గగన్ దీప్ కాంగ్, మార్గరెట్ ఎలిజిబెత్, నిఖిల్ టాండన్, ఇతర వైద్య నిపుణులు ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరకామణి లెక్కింపు ఇంకా పాతపద్ధతేనా?

**ఆధునీకరణ దిశగా సాగాలి : ఎఐ వినియోగం చేపట్టండి**

**ఎపి హైకోర్టు కీలక సూచనలు**



**అమరావతి, డిసెంబర్16(నినాదం):** టీటీడీ పరకామణి లెక్కింపును ఆధునీకరించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఆధునికకాలంలో కూడా పాతపద్ధతిలో లెక్కింపు సరికాదని తెలిపింది. పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది. కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురయితే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హైకోర్టు తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడించింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. టీటీడీలో ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం తగదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ క్రమంలోనే ఇరుపక్షాల న్యాయవాదులకు ఏపీ హైకోర్టు పలు సూచనలు చేసింది.

## వారి కోసం క్యాటగరైజేషన్ తీసుకొచ్చాను

**సీఎం చంద్రబాబు**



**అమరావతి, డిసెంబర్16(నినాదం):** మాదిగ కులాల్లో చాలా మందికి ఉద్యోగాలు రావు అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారికి ఉద్యోగాలు రావడానికి తాను తీసుకున్న చర్యలే కారణమని పేర్కొన్నారు. మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ పరేడ్ గ్రౌండులో కానిస్టేబుళ్లు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మాదిగలకు ఉద్యోగాలను పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యేవని పేర్కొన్నారు. చాలా వెనుకబడి ప్రాంతాల్లో ఉండడం వల్ల వారు ఇబ్బందులను ఎదుర్కొనేవారని తెలిపారు. అయితే మాదిగల కోసం తాను క్యాటగరైజేషన్ తీసుకొచ్చానని చెప్పారు. అయితే దాన్ని కోర్టు మధ్యలో కొట్టివేసిందని పేర్కొన్నారు. మరోసారి తాను అధికారం చేపట్టాక ప్రత్యేక శ్రద్ధ వహించి క్యాటగరైజేషన్ తీసుకొచ్చామన్నారు. అందుకోసం సుప్రీంకోర్టుకు వెళ్లి అనుమతి పొందామని గుర్తు చేశారు. తరువాత క్యాటగరైజేషన్ ను చట్టబద్ధం చేశామని వెల్లడించారు. తాను తీసుకున్న నిర్ణయాల వల్ల నేడు చాలా మంది మాదిగలు ఉద్యోగాలు పొందుతున్నారని తెలియజేశారు. అందుకు తాను గర్వపడుతున్నానని ప్రకటించారు. ఉద్యోగాలు సాధించిన యువతను మనస్ఫూర్తిగా అభినందించారు.

## ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ బాబు ఆలోచన

**మరికొద్ది నెలలో**

**భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం**

**ఏవియేషన్ అభివృద్ధి ఘనత ప్రధాని మోడీదే**

**కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడి**




**విశాఖపట్నం, డిసెంబర్16(నినాదం):** విశాఖ ప్రపంచానికే కేంద్రంగా తయారవుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు నుంచి పుట్టినది ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అని చెప్పుకొచ్చారు. మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభమవుతుందని.. మరో నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఏవియేషన్ బాగా ప్రాచుర్యం పొందుతోందన్నారు. మనదేశంలో ఏవియేషన్ అభివృద్ధి చెందుతుందంటే ఈ ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని తెలిపారు. ప్రతి ఏటా 12 శాతం గ్రోత్ రేట్‌తో ఏవియేషన్ రంగం ఎదుగుతోందన్నారు. సాధారణ వ్యక్తి విమానంలో ప్రయాణం చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని తెలిపారు. భవిష్యత్‌లో ఎయిర్ క్రాఫ్ట్ సంఖ్య ఎనిమిది వేలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏవియేషన్ విశ్వవిద్యాలయాలకు జీఎంఆర్ - మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ కేంద్రంగా ఉంటుందని కేంద్రమంత్రి చెప్పారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ కోసం ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వస్తారన్నారు. ఉత్తరాంధ్రలో పూసపాటి కుటుంబం ఉండడం అందరి అదృష్టమన్నారు. కోట్ల విలువచేసే భూమిని పూసపాటి కుటుంబం విద్యకు ఇస్తున్నారని తెలిపారు. ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీకి 136 ఎకరాల భూమిని ఇచ్చారని అన్నారు. భవిష్యత్ తరాలకు ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విమానయాన రంగంలో ట్రైనింగ్ కెపాసిటీ ఇంకా పెరగాల్సి ఉందని.. దీనికి జీఎంఆర్ - మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించాలనుకున్నామని.. కానీ ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా ప్రభుత్వం నిలపనుంది.

దీనిలో భాగంగా విజయనగరం -విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు చేయనుంది. గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, జీఎంఆర్ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు ఈ ప్రాజెక్టులో కీలకం కానున్నారు. దీనికి జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్ట్‌గా నామకరణం చేశారు.

## ఆరోగ్య వ్యవస్థలో మార్పులకు యత్నం

**మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**




**అమరావతి, డిసెంబర్16(నినాదం):** రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలో మార్పు తీసుకురావడం జరుగుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 10 వ్యాధులను మ్యాపింగ్ చేసి ఎక్స్‌పర్ట్స్ ఆలోచనలకు అనుగుణంగా ట్రీట్‌మెంట్ చేయటం జరుగుతుందని వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ ఎక్స్‌పర్ట్స్‌తో ఉండే శాస్త్రవేత్తలు ఈ గ్రూప్‌లో ఉన్నారని తెలిపారు. దేశ విదేశాలలో ఉన్న ఈ సైంటిస్ట్‌లు వర్చువల్ విధానంలో మొదటి సమావేశానికి హాజరయ్యారన్నారు. వ్యక్తిగత చికిత్స అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ ఎక్స్‌పర్ట్స్ గ్రూప్ పనిచేస్తుందని అన్నారు. ఆరోగ్య వ్యవస్థని పటిష్టత చేసే యోచనలో ముందుకి వెళ్తున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఫీల్డ్ విజిట్ చేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇక.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణపై మంత్రి స్పందించారు. కోటి సంతకాల రాద్ధాంతం మొదలైందని.. ఇది కోడి గీతల కార్యక్రమం అంటూ ఎద్దేవా చేశారు. సుపరిపాలన యాత్రలో ఎవరు కూడా కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొనలేదని తెలియజేశారు. లక్షల మందిలో కనీసం ఒక్కరు కూడా సంతకం చేసిన దాఖలు లేవన్నారు. గ్రామ, పట్టణ, కళాశాలలో కానీ పేదలలో ఎలాంటి చర్చ లేదన్నారు. కార్యకర్తలకు సంతకాలు పెట్టి చేతులు వాసిపోతున్నాయని ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్నారని మంత్రి పేర్కొన్నారు. కాగా.. ఈరోజు సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారు. ఈ సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## బుల్డోజర్లతో మధ్యతరగతి కుటుంబాల్ని విచ్ఛిన్నం చేశారు

**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్**



**విజయవాడ, డిసెంబర్16(నినాదం):** న్యాయస్థానంలో ఊరట ఉన్నప్పటికీ.. అధికార దుర్వినియోగంతో కూటమి ప్రభుత్వం 42 కుటుంబాలను అన్యాయంగా రోడ్డున పడేసిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం భవానీపురం జోజి నగర్‌లో బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. “25 ఏళ్లుగా 42 కుటుంబాలు ఇక్కడే ఇళ్లు కట్టుకుని జీవిస్తున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి కూడా ఉంది. అయినా కూడా వీళ్ల ఇళ్లను ధ్వంసం చేశారు. సుప్రీం కోర్టులో ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. ఈ నెల 31వ తేదీ వరకు సుప్రీం కోర్టు వీళ్లకు ఊరట ఇచ్చింది. పోలీసులు ప్రైవేట్ పార్టీకి మద్దతుగా ఈ కూల్చివేతలు జరిపారు. 200 మంది పోలీసులు ఈ కూల్చివేతలు జరిపారు. ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేసేందుకు ప్రభుత్వ పెద్దల ప్రమేయంతోనే ఈ కూల్చివేతలు జరిగాయి. అధికార దుర్వినియోగం చేస్తూ ఇక్కడి వాళ్లను రోడ్డుపాలు చేశారు” అని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. 2.17 ఎకరాల ఈ భూమి విలువ రూ.150 కోట్ల దాకా ఉంటుంది. 2016లో ఫేక్ సొసైటీ క్రియేట్ చేశారు. అప్పటి నంచే ఈ భూమిని కాజేసేందుకు స్కెచ్ వేశారు. కూల్చివేతల్లో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జనసేన కార్పేటర్ సోదరుడి ప్రమేయం కూడా ఉంది. బాధితులు చంద్రబాబును మూడుసార్లు కలిశారు. లోకేష్‌ను రెండు సార్లు కలిశారు. ఆ ఇద్దరికీ వినతి పత్రాలు ఇచ్చారు. అయినా కూడా కుట్రపూరితంగా.. చంద్రబాబు, లోకేష్, చిన్నిలు బాధితులకు అన్యాయం చేశారు. బుల్డోజర్లతో మధ్యతరగతి కుటుంబాలను విచ్ఛిన్నం చేశారు” అని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాట్లకు అన్నిరకాల అనుమతులు కూడా ఉన్నాయి. బ్యాంకుల నుంచి లోన్లు కూడా వచ్చాయి. ఎన్నో ఏళ్లగా ఈఎంఐలు కూడా కడుతున్నారు. అయినా కూడా కుట్ర పన్ని కూల్చివేతలు జరిపారు. స్థలం వేరొకరిదే అయితే రిజిస్ట్రేషన్లు ఎలా చేశారు?. ఇళ్లకు ఎలా అనుమతులు ఇచ్చారు?.. బ్యాంకు లోన్లు ఎలా వచ్చాయి?.. క్రయవిక్రయాలపై పేపర్లలో కూడా ప్రకటనలు ఇచ్చారు. అలాంటప్పుడు ఆ సమయంలో ఎందుకు అభ్యంతరాలు చెప్పలేదు? అని ప్రశ్నించారాయన. ఈ క్రమంలో ఇళ్ల కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలని.. బాధితులకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వమే కేటాయించాలని.. వాళ్ల బ్యాంకు లోన్లు కూడా ప్రభుత్వమే కట్టాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. “బాధితులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది. అవసరమైన న్యాయ సహకారం కూడా అందిస్తాం. ఒకవేళ మీరు ఎంక్వైరీ వేయకపోతే.. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పని చేస్తుంది. దోషులుగా మిమ్మల్ని కోర్టు ముందు నిలబెడుతుంది” అని కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ జగన్ హెచ్చరించారు.

## జోజి నగర్ బాధితులకు వైఎస్ జగన్ పరామర్శ



**విజయవాడ, డిసెంబర్16(నినాదం):** భవానీపురం జోజి నగర్‌లో ఇళ్ల కోల్పోయిన బాధిత కుటుంబాలను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు తమ గోడును ఆయనకు చెప్పుకున్నాయి. తమకు జరిగిన అన్యాయాన్ని వివరించడంతో పాటు కూల్చివేతలకు సంబంధించిన ఫొటోలను ఆయనకు చూపించాయి. “25 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం. మావన్నీ కూడా పట్టా భూములే. అన్ని అనుమతులున్నాయి. వాటర్, కరెంట్ బిల్లులు కడుతూ వచ్చాం. మా ఇళ్లను అన్యాయంగా కూల్చేశారు. మమ్మల్ని రోడ్డున పడేశారు..” అని జగన్ వద్ద బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఇళ్లు కోల్పోయిన బాధితులతో.. “అధైర్య పడొద్దని.. అండగా ఉంటామని.. అన్నివిధాల అవసరమైన సాయం అందిస్తామని” అని ఆయన భరోసా ఇచ్చారు. జగన్ రాకతో ఆ ప్రాంతమంతా కోలాహలం నెలకొంది. ఆయన్ని చూసేందుకు.. ఫొటోలు తీసేందుకు.. సెల్ఫీలు దిగేందుకు.. కరచలనం చేసేందుకు.. భారీగా జనం తరలివచ్చారు. ఈ నెల 3వ తేదీన విజయవాడ భవానీపురం జోజి నగర్‌లో 42 ఇళ్లను కూల్చేశారు అధికారులు. తమ ఇళ్లను కోల్పోయి రోడ్డునపడ్డ బాధితులు ప్రభుత్వ పెద్దలకు కలిసినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో వైఎస్ జగన్‌ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని దృష్టికి తీసుకెళ్లారు. బాధితులు కంటతడి పెట్టగా.. అధైర్యపడొద్దని, అండగా ఉంటానని, అవసరమైన న్యాయ సహాయం అందిస్తానని ఆయన వాళ్లకు మాటిచ్చారు. ఈ క్రమంలో.. ఇవాళ స్వయంగా ఆయన జోజినగర్ వెళ్లి బాధితులతో కలిసి కూల్చివేత ప్రాంతాలను పరిశీలించనున్నారు. ఇదిలా ఉంటే.. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల ప్రొద్భలంతోనే కూల్చివేతలు జరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూల్చివేతల సమయంలో అడ్డుకునే ప్రయత్నం చేయగా.. కోర్టు ఆదేశాలున్నాయని చెబుతూ బలవంతంగా వాళ్లను పక్కకు లాగిపడేసి కూల్చివేతలు జరిపారు. పక్కా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో కొనుగోలు చేసి బ్యాంకుల ద్వారా రుణం తీసుకుని ఇల్లు కట్టుకున్నామని.. పాతికేళ్లుగా ఏళ్లుగా నివాసముంటున్నామని.. ఇప్పుడు నిర్ధాక్షణ్యంగా పడగొట్టి రోడ్డుపాలు చేశారని పలువురు ఆ సమయంలో ఆవేదన వ్యక్తం చేశారు.

## రుషికొండ ప్యాలెస్‌పై మంత్రి దుర్గేష్ కీలక వ్యాఖ్యలు



**అమరావతి, డిసెంబర్16(నినాదం):** విశాఖపట్నంలో రుషికొండ ప్యాలెస్‌పై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ కీలకవ్యాఖ్యలు చేశారు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ఏర్పాటు చేసిన కేబినెట్ కమిటీ రెండో సమావేశానికి హాజరయ్యారు. అమరావతిలో మంగళవారం జరిగిన సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాల వీరాంజనేయ స్వామి, పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. సమావేశంలో రుషికొండ ప్యాలెస్ భవిష్యత్ వినియోగంపై విస్తృతంగా చర్చించారు. ఈ విషయమై మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ అనాలోచితంగా నిర్ణయాలు తీసుకుందన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసిందని పేర్కొన్నారు. అటువంటి వాటిల్లో ఖర్చుల్లో భాగంగా రుషికొండపై ప్యాలెస్ ను నిర్మించిందన్నారు. ప్రతి నెలా రుషికొండ ప్యాలెస్ నిర్వహణకు కోట్లాది రూపాయలు ఖర్చవుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా నిర్వహణ భారంగా మారుతోందని తెలిపారు. కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా కావడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా రుషికొండ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకురావాలని సబ్ కమిటీ సమావేశంలో చర్చించామన్నారు. తద్వారా ప్రజాధనానికి న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఇదే విషయమై మరోసారి సమావేశం కానున్నాం అన్నారు. ఆ తరువాత స్పష్టమైన ప్రతిపాదనలను కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో తుది నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. రుషికొండ ప్యాలెస్ ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఆశిస్తున్నాం అన్నారు. అదే విధంగా పర్యాటక శాఖకు స్థిరమైన ఆదాయం వచ్చేలా ఎలా వినియోగించాలనే అంశంపై ప్రజలు, స్టేక్ హోల్డర్స్ నుంచి వచ్చిన అభిప్రాయాలను సమీక్షించామన్నారు. హోటల్, రిసార్ట్, మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, వెల్‌నెస్ సెంటర్, మైస్ సెంటర్ వంటి పలు వినియోగ అవకాశాలపై చర్చించి, సంస్థల సామర్థ్యం, ప్రజల అవసరాలు, ప్రభుత్వ ఆదాయ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని సమగ్ర నిర్ణయం తీసుకునే దిశగా ముందుకు వెళ్తున్నామని ప్రకటించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన యుఎస్ కాన్సుల్ జనరల్

**అమరావతి, డిసెంబర్16(నినాదం):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను యుఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయానికి తన బృందంతో కలిసి మంగళవారం విచ్చేశారు. వారికి డిప్యూటీ సీఎం ఘన స్వాగతం పలికారు. అనంతరం తన కార్యాలయ పరిసరాలను వారికి చూపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారిని సత్కరించి కొండపల్లి బొమ్మలతో పాటు ఇతర కానుకలను అందజేశారు. అనంతరం వారితో సమావేశమయ్యారు. క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు, అభివృద్ధి ప్రాజెక్టులకు గల అవకాశాలు, రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లేవారికి తగిన సహకారం, మార్గ నిర్దేశం అందించాలని డిప్యూటీ సీఎం అమెరికన్ కాన్సులేట్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో యుఎస్ ఎంబసీకి చెందిన మెరెడిత్ మెట్జలర్, యుఎస్ పబ్లిక్ డిప్లమసీ ఆఫీసర్ అబ్దుల్ రెహ్మాన్ హబీబ్, పొలిటికల్ స్పెషలిస్ట్ శ్రీమాలి కారి, ఎకనమిక్ స్పెషలిస్ట్ శిబా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి కోటి సంతకాల సేకరణ బూటకం

**పిపిపి మోడల్‌తో 250 సీట్లు పెంచుకునే అవకాశం**

**పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సూచనలు కూడా చేసింది**

**రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



**విజయవాడ, డిసెంబర్16(నినాదం):** వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ నాటకమంతా ఒక బూటకమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభివర్ణించారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి.. ప్రవేటీకరణకు ఉన్న వ్యత్యాసాన్ని సైతం గుర్తించకుండా దుష్ప్రచారం చేస్తోందంటూ వైసీపీపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ పీపీపీ విధానం వల్ల కలిగి ప్రయోజనాలను ఆయన సోదాహరణగా వివరించారు. ఒక్కో మెడికల్ కాలేజీలో 250 యూజీ సీట్లు పెంచుకునే వెసులుబాటు ఉందని తన నివేదికలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల వ్యవహారంలో పీపీపీ విధానంలో వెళ్లాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. ఆ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. అలాంటి వేళ పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై పార్లమెంట్ స్థాయి సంఘం పలు సిఫార్సులు చేసింది. దీనిపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం విజయవాడలో స్పందించారు. ఈ సిఫార్సులు వైసీపీకి చెంపపెట్టు అని ఆయన స్పష్టం చేశారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో.. ఎక్కువ మందికి వైద్య విద్య అందించాలంటే ఈ విధానం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై హైకోర్టు సమర్థించినా ప్రతిపక్ష నేతల్లో మార్పు కనిపించక పోవడం దురదృష్టకరమని చెప్పారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఎక్కడైనా చర్చకు తమ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైసీపీ నేతలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టడం ద్వారా వైద్య విద్య మెరుగుపడటంతోపాటు నిరుపేదలకు మెరుగైన వైద్యం సాయం అందించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదనంగా 220 సీట్లు రాష్ట్రంలో పెరగడంతో పాటు, 110 సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలో పెరగనున్నాయన్నారు. వైసీపీ పాలనలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ. 8,400 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా.. కేవలం రూ.1,451 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి చేతులు దులుపుకున్నారని వివరించారు. 151 సీట్లతో ప్రజలు అధికారం కట్టబెడితే, 17 మెడికల్ కాలేజీలు నిర్మించలేని.. మీరు నేడు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అంటూ వైసీపీ నేతల వైఖరిని ఆయన ఎండగట్టారు. రానున్న రెండేళ్లలో కాలేజీ నిర్మాణాలు పూర్తి చేసి, రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 1750 సీట్లు పొందేందుకు వెసులుబాటు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వమే వైద్య కళాశాలలు, ఆసుపత్రుల యాజమాన్యాన్ని కొనసాగిస్తుందని.. ప్రవేట్ భాగస్వామి కేవలం మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణలో సహాయం అందిస్తుందని ఆయన వివరించారు. సామాన్య ప్రజల విషయం పక్కన పెడితే, మీరు చేస్తున్న నిరసనలకు కనీసం వైసీపీ కార్యకర్తల నుంచి కూడా స్పందన కరువైందని అన్నారు.

# సంపాదకీయం

## ఎన్నికల సంస్కరణలపై ఆసక్తిలేని కాంగ్రెస్ ?

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో నానా తంటాలు పడుతోంది. పదేళ్లపాటు యూపిఏ ద్వారా ఓ వెలుగు వెలిగి నానా అరాచకాలకు పాల్పడింది. ఆనాడు పదేళ్లు ఎలా అధికారంలోకి వచ్చిందన్నది చెప్పడం లేదు. కేవలం ఓటు చోరీపైనే అధికారంలోకి వచ్చారా అన్నది ప్రజలకు చెప్పాలి. స్వాతంత్ర్యానం తరం అనేక ఏళ్లపాటు అధికారంలో ఉంది. అప్పుడు మరి ఓటు చోరీ చేశారా అన్నది చెప్పాలి. పార్లమెంటు లో ఓటు చోరీ సందర్భంగా కొన్ని మౌలిక ప్రశ్నలు ఉత్పన్న మయ్యాయి. వాటికి కాంగ్రెస్ పార్టీ, విపక్ష నేత రాహుల్ సమాధానం చెప్పలేక పోయారు. హోం మంత్రి అమిత్ షా అనేక విషయాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం ఎవరు ప్రధానిగా ఉండాలని ఓటింగ్ జరిగితే అంతా సర్దార్ పటేల్ పేరు చెప్పారు. కానీ నెహ్రూ మాత్రమే ప్రధాని అయ్యారు. ఇందిర హయాంలె అలహాబాద్ హైకోర్టు, ఆమె ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అలాగే ప్రధాన న్యాయమూర్తుల సీనియారిటీని కాదని ఐదో స్థానంలో ఉన్న వ్యక్తిని చీఫ్ జడ్జిగా నియమించారు. ఇలా అనేక అంశాలను అమిత్ షా ప్రస్తావించారు. ఇవన్నీ ఎందుకు చర్చించాలంటే ... కాంగ్రెస్ అధికారం కోల్పోతే ఓట్ చోరీ జరగిందని ఇటీవల రాహుల్ రంకెలు వేస్తున్నారు. ఢిల్లీలో ర్యాలీలు తీసి నానా హంగామా చేశారు. నిజానికి సర్‌పై చర్చలో ప్రధాన అంశాలేవీ చర్చకు రాలేదు. ఎన్నికల సంస్కరణలపై చర్చలో కాంగ్రెస్‌కు పెద్దగా ఆసక్తి లేదు. కేవలం ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ మండిపడుతోంది. అయితే పాక్, బంగ్లాదేశ్‌ల నుంచి అక్రమంగా వసలవచ్చిన వారి ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం తన విధిని తాను చేసుకుంటూ పోతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం ద్వారా రాహుల్ రాజ్యాంగ ద్రోహానికి పాల్పడ్డారనే భావించాలి. అలాగే భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దాఖలైన ఫిర్యాదులపై చట్టసభల స్పీకర్ ఉత్తర్వులు వెలువరించటానికి కాలవ్యవధిని నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు గత తీర్పుల్లో ప్రకటించింది. కోర్టు ధిక్కార ఉత్తర్వుల దాకా వెళ్లిన దాఖలాలూ ఉన్నాయి. అయినా, రాజ్యాంగం ప్రసాదించిన విచక్షణ హక్కును సభాపతి సహేతుకమైన సమయంలో ఉపయోగించట్లేదనేది వాస్తవం. దీనిని ఎక్కడా రాహుల్ ప్రస్తావించలేదు. పార్లమెంట్ చర్చలో ఎక్కడా ఫిరాయింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ టికెట్‌పై ఎన్నికల్లో గెలిచిన ఒక సభ్యుడు ఎన్నికల తర్వాత అధికార పార్టీలో చేరడం అలవాటు చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా ఇది జరుగుతోంది. గెలిచిన వారు మరో రాజకీయ పార్టీలో చేరటం ఆనవాయితీగా మారింది. ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడిన సభ్యుడు ఆ ఓటర్ల తీర్పును కాలరాచి తన ఇష్టానుసారంగా అధికారంలో ఉన్న పార్టీలోకి మారిపోతున్నారు. పార్టీలు మారే ఈ విధానం మొట్టమొదటగా హర్యానాలో 'ఆయారామ్ గయారామ్'గా, ప్రచారంలోకి వచ్చింది. అధికారంలో ఉన్న పార్టీలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఎక్కువగా తెచ్చుకునే అవకాశం ఉంటుందని చెప్పడం ద్వారా రాజకీయ పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. అంటే విపక్షంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోక పోవడం అధికార పార్టీ తప్పిదంగా గుర్తించాలి. ఇలా పార్టీలు మారడం తెలుగు రాష్ట్రాల్లో చూశాం. తన నియోజక వర్గంలోని ఓటర్ల అభీష్టం మేరకే అధికార పార్టీ కండువా కప్పుకొన్నట్టు చెప్పుకోవటం సాకు మాత్రమే. అక్రమంగా వెనుకేసుకున్న ఆస్తులను సీబీఐ లేదా ఇతర దర్యాప్తు సంస్థల నుంచి కాపాడుకునేందుకు, దర్యాప్తులు జరగకుండా చూసుకునేందుకు చేస్తున్న విన్యాసాలు తప్ప మరోటి కాదు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. దీనిపై పార్లమెంటులో చర్చించడం రాహుల్‌కు ఇష్టం ఉండదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ ప్రోత్సహించింది. ఇలా చర్చిస్తే తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అన్న భయం. అందుకే అక్రమంగా ఉన్న ఓట్లను తొలగించడం రాహుల్‌కు నచ్చదు. ఓట్ చోరీ అంటూ ప్రచారం చేసి బీహార్‌లో బొక్కబోర్లా పడ్డారు. కాంగ్రెస్ ఓట్ చోరీకి ఇండియా కూటమితో సంబంధం లేదని కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా తాజాగా చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి. ఇండియా కూటమిలో దీనిపై స్పష్టత లేదా ఏకాభిప్రాయం లేదని అర్థం అవుతోంది. 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అనేది ఒకటి ఉన్నదని, దానికి కట్టుబడి ఉండాలనే నియమం చాలా మంది చట్టసభల సభ్యుల్లో కనపడడం లేదు. ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలో చేరిన సభ్యుల సభ్యత్వం రద్దు ఫిర్యాదులు ఎంతకాలానికి పరిష్కారమవుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఐదేండ్ల సభ కాలపరిమితి కూడా ముగిసిపోతోంది. కోర్టుల్లో కూడా కేసులు తేలడం లేదు. తెలంగాణలో వేములవాడ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదం దాదాపు ఓ దశాబ్ద కాలం నడిచింది. ఆయన భారత పౌరుడా కాదా అన్నది కూడా తేల్చడంలో ఏళ్లు పడితే ఎలా. ఇవన్నీ కూడా ఎన్నికల సంస్కరణలో చర్చించాల్సిన అంశాలే. ఎన్నికల అంశాలన్నింటిని చర్చించి పారదర్శక విధానాలు అవలంబించాలి. అప్పుడే మన ఎన్నికల వ్యవస్థ పటిష్టగా ఉంటుంది. అది చేయకుండా కేవలం ఓట్ చోరీ అంటూ అక్రమ వలసదారులకు అండగా దేశంలో స్థానం కల్పించడం దేశద్రోహమే అవుతుంది. అందువల్ల సమగ్ర ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలి. తద్వారా రాహుల్ మంచి ఇమేజ్ సంపాదించుకోవచ్చు. అందుకు కాంగ్రెస్ పూనుంటే బాగుండేది. కానీ ఎన్నికల సంస్కరణలకు ఎవరు కూడా సిద్ధంగా లేరని అర్థం అవుతోంది. అందుకే చర్చ అసమగ్రంగానే సాగింది.

# ఇంకా కొలిక్కిరాని ఫిరాయింపుల కేసు

## నిర్ణీత గడువు లేకపోవడంతోనే సమస్యలు - రాజకీయ పార్టీల విన్యాసాలకు చెక్ పడాల్సిందే



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు ఓ కొలిక్కి రాలేదు. ఈలోగా కేసును విచారించిన చీఫ్ జస్టిస్ గవాయ్ పదవీవిరమణ పొందారు. ఈ తీర్పు ..తద్వారా తీసుకునే నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయిన అనుకున్నారు. కానీ స్పీకర్ వద్ద పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం ఎటూ తేలడం లేదు. సుప్రీం ఇచ్చిన మూడు నెలల గడువు అయిపోయింది. స్పీకర్ మరికొంత సమయం కోరారు. ఇప్పుడు దీనిపై ఏదైనా నిర్ణయం తీసుకుంటారా అన్న ఉత్కంఠ నెలకొంది. ఏదేని సభ్యుడు పార్టీ ఫిరాయించాడని భావిస్తే, ఆ సభ్యుడి మిగతా కాలానికి సభ్యత్వం రద్దుచేసే అధికారం రాజ్యాంగం స్పీకర్‌కు ప్రసాదించింది. పార్టీ ఫిరాయింపు అనర్హత పిటిషన్ స్పీకర్ ముందు పెండింగ్‌లో ఉన్న సమయంలో, సభ్యుడు స్వయంగా సభ్యత్వానికి రాజీనామా కూడా సమర్పించవచ్చు. ఈ రెండు సందర్భాల్లోనూ ఆ సభ్యుడు తిరిగి జరుగబోయే ఉప ఎన్నికలో లేదా సాధారణ ఎన్నికల్లో తనకు నచ్చిన రాజకీయ పార్టీ సభ్యుడిగా పోటీ చేయవచ్చు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పార్టీ మారిన సభ్యుడి సభ్యత్వ రద్దుకు మాత్రమే పరిమితమైంది. సభ్యత్వ రద్దు కాకుండా ఇతర చట్టపరమైన చర్యల గురించి ఎలాంటి ప్రస్తావన లేకుండటంతో పార్టీలు మారేవారు దానిని తమకనుకూలంగా మార్చుకుంటున్నారు. దీనికి భిన్నంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్లు, 8 నుంచి 10లో ప్రస్తావించిన నేరాలకు సంబంధించి శిక్షకు గురికాబడిన సభ్యుడు, 3 నుంచి 6 ఏండ్ల పాటు చట్టసభలకు పోటీ చేయడానికి అనర్హుడు. అయితే, ఈ అనర్హతను రద్దుచేసే లేదా కాలవ్యవధిని తగ్గించే అధికారం కేంద్ర ఎలక్షన్ కమిషన్‌కు ఆ చట్టం కట్టబెట్టింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద స్పీకర్ ముందు దాఖలైన ఫిర్యాదుల్లో తీర్పు తమకు వ్యతిరేకంగా వస్తుందని భావించి నాటి ఏపీ శాసనసభలోని ఆరుగురు సభ్యులు ముందుగానే తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దానితో అప్పటి స్పీకర్ వారి రాజీనామాలను ఆమోదిస్తూ ఎటువంటి తీర్పు ప్రకటించకుండా ఫిర్యాదులను మూసివేశారు. రాజీనామాలు ఆమోదించినా, భారత రాజ్యాంగంలో తదుపరి తీసుకోవలసిన శిక్షా నిబంధనల గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. దీంతో మరే విధమైన చర్యలు తీసుకోకుండా అనర్హత వేటు ఫిర్యాదులను మూసివేయవలసి వచ్చిందని స్పీకర్ ప్రకటించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలో ఏ విధంగానైతే కొన్నేండ్ల పాటు పోటీ చేయడానికి అనర్హత వేటు కల్పించబడిందో అదేవిధంగా లక్షల ఓటర్ల అభీష్టం మేరకు ఒక పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడి ఆ పార్టీకి రాజీనామా చేయ కుండా వేరొక రాజకీయ పార్టీలోకి ఫిరాయిస్తే ఆ సభ్యుడి సభ్యత్వం రద్దు చేయాలి. అంతేకాదు తిరిగి చట్టసభలకు పోటీ చేయడానికి అనర్హుడిగా ప్రకటించే హక్కును స్పీకర్‌కు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేయాలి. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదును స్పీకర్ పరిష్కరించే కాలవ్యవధి కూడా రాజ్యాంగ సవరణ ద్వారా గడువు విధించాలి. అప్పుడే ఈ ఫిరాయింపుదారుల కట్టడి చేసినట్టవుతుంది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. వారి వ్యవహారం గత ఏడాదిన్నరగా ఎటూ తేలడం లేదు. సుప్రీం తీర్పు ఇచ్చినా కర్ర విరగకుండా..పాము చావకుండా అన్న రీతిలో సాగింది,. చట్ట సభలకు ఎన్నికైన వారు పార్టీలు మారే సందర్భంలో ఖచ్చితమైన నిబంధనలు ఉంటే తప్ప సభ్యుల్లో జవాబుదారీతనం పెరగదు. అధికారంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష పార్టీ సభ్యులను ప్రలోభపరిచే అవకాశం రాదు. అలాగే ప్రతిపక్ష పార్టీతో చేతులు కలిపి అధికార పక్ష పార్టీని అస్థిరపరచే కుట్రలకు అడ్డుకట్ట పడుతుంది. ఒకవేళ తాను ఎన్నుకోబడిన పార్టీ విధానాలు నచ్చకపోతే సభ్యుడు పార్టీకి రాజీనామా చేయాలి తప్ప పార్టీ మారడం ద్వారా ఓటర్ల తీర్పును కాలరాయరాదు. రాజకీయాల్లో సంస్కరణలు వస్తేనే ఇవన్నీ పరిష్కారం అవుతాయి. అందుకు రాజకీయ పార్టీలు సిద్ధంగా లేవు. ప్రజలే ఈ డిమాండ్లను పార్టీల ముందుంచాలి. చర్చించడం ద్వారా చైతన్యం తేవాలి.

# గోదాదేవి పాశురాలలో సామాజిక దృక్పథం

తిరుప్పావై' అనేది దివ్య ప్రబంధం. ఇది ద్రావిడ వేదంగా పరిగణింప బడుతున్నది. 'తిరుప్పావై' అనగా...'తిరు' అంటే శ్రీ. 'శ్రీ' అంటే లక్ష్మి, సంపద, మోక్షం – అని అర్థాలున్నవి. 'పావై' అంటే వ్రతం. నియమ నిష్ఠలతో ఆచరించబడే సంకల్ప వ్రతం' అనబడుతుంది. కలియుగంలో మానవ కన్యగా జన్మించి గోదాదేవిగా పెరెన్నక గన్న ఆండాళ్ భగవంతుడినే తన భర్తగా భావించి, ఆయనను చేపట్టడానికి సంకల్పించిన వ్రతమే తిరుప్పావై వ్రతం. తిరుప్పావై విష్ణువును కీర్తిస్తూ, గోదాదేవి మూల ద్రావిడంలో గానం చేసిన ముప్ఫై పాశురాల గీతమాలిక. పాశురము అంటే ఛందోబద్ధంగా ఉన్న పాటలని అర్థం. ఇది పన్నిద్దరాళ్వార్లు రచించిన నాలాయిర దివ్య ప్రబంధములో ఒక ముఖ్య భాగమై, తమిళ సాహిత్యంలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ఆండాళ్ అసలు పేరు కోదై. కోదై అంటే మాలిక. ఆ పేరు పెట్టగా, అది క్రమంగా గోదాగా మారింది... గోదాదేవి సామాజిక దృక్పథంతోనే సకలోపనిషత్ సారంగా తిరుప్పావైని రచించి గానం చేసింది. గోదాదేవి రచించిన 30 పాశురాలు స్థూలంగా మంచిని ప్రబోధిస్తాయి. మంచిగా జీవించమని, తోటివారికి సాయపడమని, భగవదారాధన తప్పనిసరిగా చేయమని ఈ ప్రబోధాలు సూచిస్తాయి. మొదటి అయిదు పాశురాలు ఉపోద్ఘాతం, తిరుప్పావై యొక్క ముఖ్యోద్దేశ్యాన్ని తెలియ జేస్తాయి. తరువాతి పది పాశురాల్లో, గోదాదేవి చెలులతో కలిసి పూలను సేకరిస్తూ, పల్లె వాతావరణాన్ని వర్ణించే అంశాలు ఉంటాయి. అనంతర ఐదు పాశురాలు గోదాదేవి తన చెలులతో కలిసి చేసిన దేవాలయ సందర్శనను వివరిస్తాయి. భగవంతుడిని నిద్ర మేల్కొలపడానికి ఆండాళ్ సుప్రభాతాన్ని ఆలపిస్తుంది. చివరి తొమ్మిది పాశురాలు భగవద్విభూతిని వర్ణిస్తాయి. గోదాదేవి పూల లాంటి సహజత్వం, పాలకడలి లాంటి నిర్మలత్వం గల ఆమె జీవన తత్త్వానికి పాటలకు పరవశుడయ్యాడు కృష్ణుడు.



తులసీవనంలో పుట్టిన స్వభావ సిద్ధమైన జ్ఞానభక్తి సౌరభ సమృద్ధ గోదాదేవి, భగవంతునే మేల్కొప్పిన పరమ విలక్షణ వ్యక్తిత్వం గల భక్తురాలు. సామాజిక దృక్పథంతో వేదోపనిషత్తుల సారాన్ని, పురాణేతిహాసాల్లోని ధర్మాలను, తన పాటలలో నిక్షిప్తపరచి లోకానికి అందించింది. పాటలలో ఉపనిషత్తు రహస్యాలు శ్రీకృష్ణ లీలలు. పరమాత్మను చేరుకునేందుకు అనుసరించాల్సిన భక్తి మార్గాలు, పల్లె అందాలు, ఉదయకాలపు వర్ణనలు మొదలైన విషయాలు పొందుపర్చబడ్డాయి. విశ్వమానవ సౌభ్రాతృత్వంతో తనతోపాటు లోకులందరూ తిరుప్పావై వ్రతం ఆచరించాలని 'వైయత్తువాళ్ వీర్ కాళ్' (తి.పా. 2) అంటూ ఈ భూమియందే తరించాలనుకునే వారందరికీ ఆహ్వానం పలికింది గోదాదేవి. గోదాదేవి పరమపదం చేర్చుటకే ప్రధానంగా ఈ ప్రబంధం చెప్పినప్పటికీ ప్రయోజనాలను ఆశించి, మనలను మంచి గుణాలు కలవారిగా తీర్చిదిద్దాలని ఎన్నో మంచి ఉపదేశాలను చేసింది. పెద్దలు చేయని పనులను ఎట్టి పరిస్థితులలో చేయవద్దని, ఒకరి గురించి వారికి నష్టం కలిగించే రీతిలో వేరొకరి వద్దకు వెళ్ళి చాడీలు చెప్పవద్దని.. పేదవారికి, బ్రాహ్మణులకు దానధర్మాలు చేయాలని దాన ధర్మాలు ఎదుటివాడు సంతృప్తి పడినంత చేయడమే కాక ఏమీ చేయని వానివలె గర్వం, అహంకారం లేకుండా ఉండాలని సందేశం ఇచ్చింది. ప్రాతఃకాలంలో స్నానమాచరించడం, సాత్వికాహార స్వీకరణ, విషయ సుఖాలపై విరక్తి, సత్యమార్గానుసరణ, అహంకార మమకారాలకు, దైన్యానికి లోనుకాకుండా ఉండటం మున్నగు అంశాలను అంతర్గతంగా తన పాశురాలలో సందేశాత్మకంగా వివరించింది. మానవుడు పాప పంకిలంలో పడక సచ్ఛీలుడై జీవన్ముక్తుడు కావాలని ఆమె దృక్పథం. మానవులు ఎవరి ధర్మాన్ని వారు తప్పక పాటిస్తే ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంత జీవనం సాగిస్తారని భావించింది. తిరుప్పావై ధ్వన్యర్థ గ్రంథరాజమని అంగీకరించిన విషయమే. పరుషముగా మాటాడరాదని, అందరిపట్ల పూజ్యభావం కలిగి ఉండాలని, తన తప్పును ఎత్తిచూపినప్పుడు. ఏమాత్రం బాధపడక సంతోషంగా స్వీకరించే ఉత్తమగుణం ఉండాలని అహంకారం పూర్తిగా నశిస్తేనే ఇవి జరుగుతాయని తెలియ జేసింది. ఏది మంచో ఏది చెడో వివేచన చేసుకోమని హెచ్చరించింది. యోగ, ధ్యానాదులు అత్యంత ఆరోగ్య ప్రదాతలనే అంతరార్థాన్ని వక్కాణించింది. చివరి పాశురం ఫలశ్రుతి. ఎవరైతే ఈ పాశురాలు గానం చేస్తారో, వారికి భగవత్ కృప తప్పకుండా కలుగుతుందని అందులో హామీ ఇస్తుంది. గోదాతల్లి సామాజిక దృక్పథంతోనే ప్రజలను భక్తి, నీతి మార్గాలవైపు నడిపించాలని, తానాచరించి చూపిన వ్రతం శ్రీవ్రతం, కాత్యాయని వ్రతం, ధనుర్మాస వ్రతం అనే వ్రతాన్ని ఆచరించి, ఈ ఉత్తమ గుణాలను అలవాటు చేసుకొనగలిగితే ఆ తల్లి సామాజిక స్పృహను అర్థంచేసుకున్న వారమవుతాం. అపురూపమైన, మానవజన్మను సార్థకం చేసుకున్న వారం అవుతాం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

# నిస్వార్థ ప్రజా సేవకుడు పట్టాభి

రాష్ట్ర మంత్రి వర్గంలో అవకాశం తలుపుతట్టినా, ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉప కులపతి పదవి గుమ్మం వరకు వచ్చినా సున్నితంగా తిరస్కరించి ప్రజాసేవలో, రాజకీయాల్లో మునిగిపోయిన మహనీయుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్య. అంతే కాదు, నిరంతర ప్రజా క్షేమం గురించి ఆలోచించే పట్టాభి, ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఉద్యమానికి చేసిన కృషి మరిచి పోలేనిది. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీకి సన్నిహితునిగా పట్టాభి సీతారామయ్య నిర్వహించిన పాత్ర మరవ లేనిది. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి సుభాష్ చంద్రబోస్ కు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా, పట్టాభి పోటీలో పాల్గొని ఓటమి పాలైన సందర్భంగా పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డారంటే వారికున్న సాన్నిహిత్యం స్పష్టం అవుతున్నది. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకునిగా, తెలుగు భాషాభిమానిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకునిగా, ఖద్దరు దారిగా, స్వాతంత్ర్య సమరశీలిగా, మహాత్మా గాంధీకి ఆప్తునిగా, రాజకీయ చతురునిగా, గవర్నర్ గా, నిరంతర ప్రజా సేవకునిగా, ముక్కుసూటి మనిషిగా ఆయన బహుముఖ శక్తిగా, వ్యక్తిగా సుపరిచితులు. పశ్చిమ గోదావరి జిల్లా గుండుకొలను గ్రామంలో 1880, నవంబర్ 24 న ఆరువేల నియోగి బ్రాహ్మణుల ఇంటిలో పట్టాభి జన్మించారు. ప్రాథమిక విద్య స్థానికంగా బందరులోనే చదివి ఉన్నత విద్యకై మద్రాసు (నేటి చెన్నై) వెళ్ళి మద్రాసు క్రైస్తవ కళాశాల నుండి బి.ఏ. డిగ్రీ పొందిన పట్టాభి ఎం.బి.సి.ఎం. డిగ్రీ సాధించి డాక్టరు కావాలనే తన ఆశయాన్ని నెరవేర్చు కున్నారు. 1906లో మచిలీపట్నంలో వైద్యవృత్తిని చేపట్టారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూనే చదువు పూర్తి చేసిన తర్వాత మచిలీపట్నంలో డాక్టరుగా ప్రాక్టీసు పెట్టారు, కాని తన వృత్తి, ప్రవృత్తి అది కాదని ఎంచి, లాభదాయకమైన సంపాదనను వదులుకొని గాంధీజీచే ప్రభావితులై, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నారు. అయితే గాంధీజీ పిలుపు మేరకు 1916 లో ఆ వృత్తిని వదిలి పెట్టడమే కాకుండా, భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించే వరకు ఎటువంటి వృత్తిని చేపట్ట కూడదనే ధ్యేయంతో ముందుకు సాగారు. సామాన్య ప్రజలకు బ్యాంకులు అందుబాటులో లేని రోజుల్లో, అప్పులకోసం అన్నదాతలు ఎదురు తెన్నులు చూస్తున్న రోజుల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నేడు దేశంలో ప్రముఖ బ్యాంకుగా చలామణి అవుతున్న ఆంధ్రాబ్యాంక్‌ను 1923లో స్థాపించారు. అంతేకాకుండా ఆయన స్థాపించిన ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెని (1925), హిందుస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెని (1935) లు తరువాతి కాలంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో విలీనమయ్యాయి. కాంగ్రెస్ పార్టీలో పట్టాభీ గాంధీజీకి అతి సన్నిహితంగా ఉండేవారు. 1939లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి అతివాద కాంగ్రెస్ అభ్యర్థి అయిన సుభాష్ చంద్రబోస్ కు వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ అభిమతానికి దగ్గరైన వాడిగా, పట్టాభి పోటీలో పాల్గొని ఓటమి పాలైనారు. అయితే తమిళ ఆధిపత్యమున్న కొన్ని జిల్లాలను భావి తెలుగు రాష్ట్రములో కలపటానికి మద్దతు నిస్తున్నాడన్న భావన ఆయన ఓటమికి ప్రధాన కారణమయ్యింది. పట్టాభి ఓటమి తన ఓటమిగా గాంధీజీ భావించి బాధపడ్డారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభములో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ వర్గంలో పనిచేస్తూ ఉండగా మొత్తం కార్యాచరణ వర్గ సహితంగా పట్టాభిని అరెస్టు చేసి జైలు పాలు చేయగా, మూడేళ్లపాటు పట్టాభి తన దినచర్యను విస్తారమైన డైరీలో రాసుకున్నారు. దీనిని తదనంతరం ఫెదర్స్ అండ్ స్టోన్స్ (ఈకలు మరియు రాళ్ళు)గా ప్రచురించారు. 1948లో జైపూర్ కాంగ్రెస్ సమావేశం నాటికి కాంగ్రెస్ అధ్యక్షుని స్థాయికి ఎదిగారు. 1948లో జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో పురుషోత్తమ్‌దాస్ టాండన్ పై గెలిచి స్వతంత్ర భారత తొలి కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. 1952–57 మధ్యకాలంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా వ్యవరించారు. రాష్ట్రం బయట పనిచేసినను తెలుగు భాషపై మమకారం కోల్పోలేదు. తను స్థాపించిన ఆర్థిక సంస్థలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని సూచించారు. తెలుగు భాషకు, తెలుగు జాతికి ఎన్నో చిరస్మరణీయ సేవలను ఆయన చిత్తశుద్ధితో అందించారు. తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దాని కొరకు పట్టాభి ఎంతగానో కృషి చేశారు. పట్టాభి చొరవతోనే ఆంధ్ర రాష్ట్రోద్యమానికి అంకురార్పణ 1908లో బందరులో జరిగింది. బందరు సమావేశంలో తెలుగు జిల్లాల ప్రముఖులందరూ సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి చర్చించారు. ఆ తరువాతనే 1913లో బాపట్లలో తొలి ఆంధ్ర మహాసభ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవశ్యకత గురించి పట్టాభి ఆంగ్లంలో ఒక గ్రంథమే రచించారు. పట్టాభి కృషి వల్లనే 1920లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సూచన ప్రాయంగా ఆమోదించింది. పట్టాభి సీతారామయ్య ఎన్నో ఆర్థిక సంస్థలను స్థాపించారు. ఆంధ్రా బ్యాంకు (1923లో స్థాపన), ఆంధ్రా ఇన్స్యూరెన్స్ కంపెనీ, భారత లక్ష్మీ బ్యాంకు, కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంకు మొదలగు వాటి స్థాపనలో విశేష కృషి సల్పారు. ఆంధ్రాబ్యాంకు ద్వారా వ్యవసాయ దారులకు రుణాలిచ్చి వ్యవసాయాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. చిన్న మొత్తంలో డిపాజిట్లు సేకరించి పొదుపును అధికంగా ప్రోత్సహించారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసమే కాకుండా తెలుగు జిల్లాలలో తెలుగు వాడకాన్ని పట్టాభి ఎంతగానో ప్రోత్సహించారు. తాను స్థాపించిన సంస్థలన్నింటి లోనూ తప్పనిసరిగా ఉత్తర ప్రత్యుత్తరాలు, లావాదేవీలు తెలుగులోనే జరగాలని నియమ నిబంధనలు పెట్టి ఆచరింప చేశారు. ఆయన వేష, భాషల్లో ఎప్పుడూ తెలుగుతనం ఉట్టిపడుతూ ఉండేది. అఖిల భారత కాంగ్రెస్ అయిననూ, గవర్నర్‌గా మధ్య ప్రదేశ్ వెళ్ళిననూ వేష, భాషల్లో మార్పు రాలేదు. పట్టాభి రచించిన గ్రంథాలలో కాంగ్రెస్ చరిత్ర అన్నింటికంటే ప్రధా నమైనది. సుమారు 1600 పుటల కాంగ్రెస్ చరిత్రను కేవలం 2 మాసాలలో పూర్తిచేశారు. స్వాతంత్ర్యం తరువాత 1948లో తొలి జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టి, తరువాత 1952లో రాజ్య సభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంటులో ప్రవేశించారు. 1952 నుండి 1957 వరకు మధ్య ప్రదేశ్ గవర్నరుగా పని చేశారు. తెలుగు ప్రజలకు ఎంతగానో తోడ్పాటు అందించిన పట్టాభి 1957, డిసెంబర్ 17న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,9440595494**

# ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

## 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిక



**న్యూయార్క్:** అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు . తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం. వచ్చే ఏడాది స్పేస్‌ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ వార్తాసంస్థ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42శాతం వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే 168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు. మరోవైపు కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా మస్క్ రికార్డు క్రియేట్ చేశారు. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో గత నెల జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని టా÷–గ్గ÷ట్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుట్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# బ్రెజిల్‌లో తుఫాన్ బీభత్సం

## బలమైన గాలులకు కుప్పకూలిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ

**న్యూఢిల్లీ:** బ్రెజిల్ బలమైన తుఫాను అతలాకుతలం చేసింది. బలమైన గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దక్షిణ బ్రెజిల్‌లోని రియో గ్రాండె డో సుల్ రాష్ట్రంలో గాలుల తీవ్రత అధికంగా ఉంది. ఈ గాలుల తీవ్రతకు మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పోర్టో అలెగ్రె సమీపంలో గల గువైబా నగరంలో ఉన్న స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం ఒక్కసారిగా నేలకూలిపోయింది.దాదాపు 24 మీటర్ల పొడవున్న ఈ విగ్రహం హవాన్ రిటైల్ దుకాణంలోని పార్కింగ్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. అయితే, బలమైన గాలులకు అది ఒక్కసారిగా కూలి పార్కింగ్ ప్లేస్‌లో పడిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విగ్రహం కూలుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఆ సమయంలో గాలి వేగం గంటకు 90 కిలోమీటర్లకు మించి నమోదైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. మెట్రోపాలిటన్ ప్రాంతమంతా తీవ్రమైన వాతావరణ హెచ్చరికలు జారీ అయ్యాయి.

# శ్రీవారి ఆలయంలో నేటినుంచి తిరుప్పావై సేవ

**తిరుమల:** ధనుర్మాసం సందర్భంగా తిరుమల శ్రీవారి అలయంలో సుప్రభాత సేవ బదులు తిరుప్పావై పాశురాలను ప్రవచిస్తారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నుంచి నెల రోజుల పాటు సుప్రభాత సేవ రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించారు. ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం మధ్యాహ్నం 1:23 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. బుధవారం నుంచి తిరుప్పావై పాశురాలతో శ్రీవారికి మేలుకొలుపు జరుపుతున్నట్లు వివరించారు. ధనుర్మాసం సందర్భంగా మూల విరాట్టుకు బిల్వపత్రాలతో సహస్ర నామార్చన జరిపిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలతో రోజూ స్వామి వారికి అలంకరణ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీవారికి విశేష నైవేద్యాలుగా బెల్లం దోశ, శొండెలు, సీరా, పొంగల్ వంటి ప్రత్యేక ప్రసాదాలను నివేదన చేస్తున్నట్లు వివరించారు. భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామి వారికి ఏకాంతసేవ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# 3వ విడుత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణ**

**ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి**

**మూడవ విడత ఎన్నికలు జరిగే మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**సుల్తానాబాద్, డిసెంబర్16(నినాదం):** పెద్దపల్లి జిల్లాలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వ ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికలు జరిగే పెద్దపల్లి, సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఓదెల మోడల్ స్కూల్, ఎలిగేడు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ ఓదెల మండలాల లోని 91 గ్రామ పంచాయతీలు, 852 వార్డులలో 3వ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశామని, 6 గ్రామ పంచాయతీలు, 215 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, ప్రస్తుతం లి85 గ్రామ పంచాయతీలు, 636 వార్డులలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సంబంధిత సామాగ్రి సరి చూసుకొని బయలు దేరాలని, గ్రామాలలో ఉదయం 7 గంటలకు సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, ప్రతి 2 గంటలకు రిపోర్ట్ పంపాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత లంచ్ త్వరగా పూర్తి చేసుకుని, మధ్యాహ్నం రెండు గంటల వరకు కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికలు సైతం అదే రోజు జరిగేలా చూడా లని కలెక్టర్ తెలిపారు. 67 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో వెబ్ కాస్టింగ్ ఏ ర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.అధికారులు తమ ఎన్నికల విధులను కట్టు దిట్టంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈఓ నరేందర్, తహసీల్దార్ లు రాజయ్య, యాకన్న,బషీరోద్దీన్, ధీరజ్ ,ఎంపీడీవో దివ్య దర్శనరావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**





**జమ్మికుంట, డిసెంబర్ 16 (నినాదం):** కరీంనగర్ జిల్లాలో మూడో విడత ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ నియోజక వర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణ వంక హుజురాబాద్ మండల కేంద్రాలలో నేడు జరిగే సర్పంచ్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. జమ్మికుంట మండలంలో 20 గ్రామ పంచాయతీల గాను 90 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 188 వార్డు మెంబర్స్ కు గాను 33 మంది ఏకగ్రీవం కాగా 155 స్థానాలకు 428 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 188 సెంటర్లలో 480 మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించను న్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో 18 సర్పంచ్ స్థానాలకు గాను ఒకటి ఏకగ్రీవం కాగా 17 సర్పంచ్ స్థానాలకు 78 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 166 వార్డ్ మెంబర్ స్థానాలకు గాను 34 ఏకగ్రీవం కాగా 132 వార్డు మెంబర్లకు 378 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 166 పోలింగ్ సెంటర్లలో 456 మంది సిబ్బంది విధులు నిర్వహించ నున్నారు. అదేవిధంగా వీణవంక మండలం లోని 27 సర్పంచ్ స్థానాలకు గాను ఒకటి ఏకగ్రీవం కాగా 26 స్థానాలకు 110 మంది బరిలో ఉన్నారు. 246 వార్డు మెంబర్లకు గాను 25 మంది ఏకగ్రీవం కాగా 221 స్థానాలకు ఎన్నిక జరగనుంది. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఇల్లంద కుంట మండలం లోని సీతారామ చంద్రస్వామి దేవాలయం ఆవరణం లో ఎన్నికల సామాగ్రిని అధికారుల కు డిస్ట్రిబ్యూషన్ చేశారు.

**జిల్లా కలెక్టర్ పరిశీలన...**

జమ్మికుంట ఇల్లంతకుంట మండల కేంద్రా లలో పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ జిల్లా ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వర్లు పరిశీలిం చారు. సర్పంచ్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుపై అధికారుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రా లలో పిఓలు ఏపీవోలు నిబంధనల మేర విధు లు నిర్వహించేలా చూడాలని అన్నారు. కార్యక్ర మంలో తాసిల్దార్ లు వెంకటరెడ్డి, రాజు ఎంపీడీవోలు పద్మావతి, రాజేశ్వరరావు, మండల విద్యాధికారి హేమలత, రాములు నాయక్ పాల్గొన్నారు.

# మానవత్వానికి మార్గం చూపిన తల్లి బిడ్డ

**శరీర దానానికి తల్లి-బిడ్డ అంగీకారం**

**మానవత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన శారద,శిరీష**

**అభినందించిన సదాశయ ఫౌండేషన్**



**గోదావరిఖని, డిసెంబర్ 16 (నినాదం):** తల్లి చూపిన మార్గం లోనే కూతురు నడుస్తూ మానవత్వానికి కొత్త అర్థం చెప్పారు. రామగుండం ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సామ శిరీష, ఆమె తల్లి శారద తమ మర ణానంతరం నేత్రాలు, అవయవా లతో పాటు శరీరాన్ని కూడా దా నం చేస్తామని ప్రకటించి సమాజా నికి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయు రాలిగా సేవలందిస్తున్న శిరీష, విద్యతో పాటు విలువలు కూడా బోధించాల్సిన బాధ్యతను ఆచరణలో చూపించారు. మంచిర్యాలలో నివసిస్తున్న ఆమె తల్లి శారద, సదాశయ ఫౌండేషన్ నిర్వహించిన అవయవ దాన అవగాహన కార్యక్ర మాల ప్రభావంతో ఈ నిర్ణయానికి వచ్చారు. మరణానం తరం ఇతరులకు చూపు, జీవితం అందించడంతో పాటు మెడికల్ విద్యార్థుల పరిశోధనలకు ఉపయో గపడేలా శరీరాన్ని దానం చేయా లని శారద తన కూతురు శిరీషకు తెలిపారు. తల్లి ఆలోచనను గౌర వించిన శిరీష కూడా అవయ వాలు, శరీరాన్ని దానం చేసానని అంగీకరించారు. ఎన్టీపీసీ కృష్ణాన గ ర్‌లో తల్లిబిడ్డ ఇద్దరూ తమ అంగీకార పత్రాలను ఫౌండే షన్ ప్రతినిధులకు అందజేశారు.

# కార్మికుల సమస్యలపై గుర్తింపు సంఘం మౌనం

**-ఐఎన్‌టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి**

**గోదావరిఖని, డిసెంబర్ 16 (నినాదం):** గుర్తింపు కార్మిక సంఘం కార్మికుల సమ స్యల పరిష్కారంలో విఫలమైందని, ఐఎన్ టీయూసీ కార్మికుల పక్షాన పోరాడు తోందని ఐఎన్‌టీయూసీ సీనియర్ సెంట్ర ల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు.సింగరేణి యాజమాన్యం, అధికారుల అనాలోచిత నిర్ణయాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలను పట్టించుకో వాల్సిన గుర్తింపు సంఘం మౌనంగా ఉందని విమర్శించారు. సింగరేణి మెడిక ల్ బోర్డు ప్రక్షాళన, 150 మస్టర్ల సర్క్యులర్ రద్దు, ట్రాన్స్‌ఫర్ పాలసీ సవరణ, పెర్క్‌పై ఐటీ యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మణు గూరు ఓసీ ఎక్స్‌టెన్షన్ టెండర్ సింగరేణికే దక్కేలా అన్ని కార్మిక సంఘాలతో కలిసి పోరాటాలు చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్జీ 1 ఉపాధ్యక్షులు కచ్చకాయల సదానందం, నాయకులు టైసన్ శ్రీనివాస్, కృష్ణ, లలితశ్రీ, స్వప్న, నారాయణ, శ్రీనివాస్, మల్లేష్, రవి, గడ్డం వెంకటేశ్వర్లు, రమణారావు, కుమార్, రహీమ్, రాజేందర్, రాజమౌళి, వెంకటస్వామి పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్‌కు పితృవియోగం

**-పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణరావు**




**సుల్తానాబాద్, డిసెంబర్ 16(నినాదం):** గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అంతటి రాజ లింగు గౌడ్ (86) సోమ వారం రాత్రి వృద్ధాప్యంతో మరణిం చాడు. రాయలింగు మరణం పట్ల పలువురు సం తాపం వ్యక్తం చేశారు. అన్నయ్య గౌడ్ సోదరులు, కుటుంబ సభ్యులను మంగళవారం పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మా ర్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మా జీ జెడ్పీటీసీ గోపగాని సారయ్య గౌడ్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, పెద్దన్న, పట్టణ అధ్యక్షుడు వేగోళం అ బ్బయ్య గౌడ్, దన్ నాయక్ దామోదర్ రావు, చి లుక సతీష్, తోపాటు పలువురు రాజకీయ శ్రేణు లు, తదితరులు పరామర్శించారు.

# సమద్ నవాబ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్ సంతాప సభ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ది. ఇట్టి కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరె పల్లి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.,సమద్ నవాబ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, అందరిని కలుపుకొని పోయే వ్యక్తి నవాబు అని, కాంగ్రెస్ పార్టీతో సమద్ నవాబుకు విడదీయలేని బంధం ఉందని, ఆయన మరణించినాడు అంటే ఇప్పటికీ నమ్మలేక పోతున్నామని, నవాబు గురించి ఎంత చెప్పినా తక్కువనే అవుతుందని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పార్టీలో వారి కుటుంబంలో ఒకరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ కోసం, పేద ప్రజల కోసం వారి అభ్యున్నతి కోసం తపించే వారని, నవాబ్ చనిపోతే సొంత కుటుం బంలో వ్యక్తిని కోల్పోయినంత బాధగా ఉందని, ఏ సమస్య వచ్చిన తన ఇంటి సమస్యగా భావించి పరిష్కారం కోసం కృషి చేసేవాడని,వక్ బోర్డు ఆస్తుల కోసం పోరాడిన వ్యక్తి సమద్ నవాబు అని, నగరంలో ఏదో ఒక మార్గుకు సమద్ నవాబ్ మార్గుగా నామకరణం చేస్తామని అన్నారు.ముదుపు మోహన్, మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజో ద్దీన్, కందుద్దీన్, కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావ ణ్ నాయక్, కామ్ రెడ్డి రామ్ రెడ్డి,పంజాల స్వామి గౌడ్, వెన్నం రజిత రెడ్డి, అహమ్మద్ అలీ, అబ్దుల్ రహమాన్, ముస్తాక్,అమీర్, బొమ్మ ఈశ్వర్ గౌడ్,మహమ్మద్, నిహాల్, లాయిక్, షబానా మహమ్మద్,ఇర్ఫాన్,బషీరుద్దీన్, మిరాజ్ డాన్, అబ్దుల్ భారీ, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, సిరిపురం నాగ ప్రసాద్, వసీం, అక్బర్, ఆరిఫ్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం

**బీజేపీయేతర పాలిత రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపడానికి కుట్ర**

**తెలంగాణ లోని కేంద్ర మంత్రులు,ఎంపీ లు ప్రజలకు సమాధానం చెప్పాలి**

**ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉపాది హామీ పథకం నూతన బిల్లుపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**




**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం):** 20 సంవత్సరాల క్రితం సోనియా గాంధీ యుపిఎ చైర్ పర్సన్ గా కేంద్రంలోని యుపీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని పేదలకు భరోసా కల్పించడానికి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఎ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతా ల్లోని పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందని గత పన్నెండు సంవత్సరాలుగా అధికారంలో కొనసాగు తున్న ఎన్డీఏ ప్రభుత్వం ఎటువంటి పథకం తీసుకురాకపోగా మారిన సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేస్తున్నామని పార్లమెంటులో నూతన బిల్లు ప్రవేశపెట్టిన ఎన్డీఎ ప్రభుత్వం అప్పటికి ఇప్పటికీ 20 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికి కనీసం కూలీ రేటు పెంచాలన్న సోయి కూడా లేదని పని దినాలు కేవలం 25 రోజులు మాత్రమే పెంచారని అన్నా రు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా నిర్దిష్ట మొత్తాన్ని కేటాయిస్తామని పేర్కొనడం వెనుక బీజేపేతర రా ష్ట్రాల ప్రభుత్వాలకు మొండి చేయి చూపే కుట్ర ఉందని నరేందర్ రెడ్డి ఆరోపించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడంలో ఉన్న శ్రద్ధ పేదలకు న్యాయం చేయాలన్న దాంట్లో లేదని నరేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ లోని కేంద్ర మంత్రులు బీజేపీ ఎంపి లు ప్రజలకు సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో పిట్టల రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య, దండి రవీందర్,మేకల నర్సయ్య, గుడిపాటి రమణ రెడ్డి,సుదర్శన్,మేరాజ్,మాసుం ఖాన్, తోట అంజయ్య,బషీర్, పెద్దిగారి తిరుపతి, కొట్టె ప్రభాకర్,అష్రఫ్,బత్తుల రాజ్ కుమార్, బషీర్,భారీ,సాయిరాం, ఉప్పరి అజయ్,యోనా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక




**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం):** ఈ నెల 17 నుండి 25 వ తేదీ వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆద్వర్యంలో లో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని పి. కేధార్ నాథ్ ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు హన్మంత రావు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కరీంనగర్ జిల్లా, అలుగునూర్ లో జరిగిన అండర్-14 జిల్లాస్థాయి పోటీలలో కేధార్ నాథ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు. యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.మహేష్, యస్. రాజు లు పాల్గొన్నారు.

# అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసిన చింతల మనీషా



**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం):** కరీంనగర్ పట్టణం లోని బొమ్మకల్, కాపువడకు చెందిన చింతల మనిషా ఏ బొక్కల మనీషా ఇండియానా వెస్లీయన్ యూనివర్సిటీ - మారియన్ క్యాంపస్ 4201 సౌత్ వాషింగ్టన్ స్ట్రీట్, అమెరికాలో మాస్టర్స్ పూర్తి చేసుకున్న సందర్భంగా, గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ మాస్టర్స్ పట్టా పొందిన సందర్భంగా వారు ఉన్నత స్థాయిలో ఎదగాలని మనసారా కోరుకుంటూ, మంగళవారం రోజున లయన్ చింతల లావణ్య- కిషన్ పటేల్, బొక్కల రేణుక - జయరాం పటేల్, బొక్కల సాయికిరణ్ పటేల్, కుటుంబ సభ్యులు, పురుమల్ల శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సోమారపు వెంకటేశ్వర్లు, బట్టు రాజేందర్, కామిరెడ్డి రామిరెడ్డి, వెన్నం రజిత రెడ్డి, కామిరెడ్డి నరసింహారెడ్డి, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

# యూస్ లెస్ ఫెలో...! బేసిక్ సెన్స్ లేదు..!

**జగిత్యాల ఎమ్మెల్యే పై సంచలన వ్యాఖ్యలు**



**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 16(నినాదం):** యూస్ లెస్ ఫెలో.. బేసిక్ కామన్ సెన్స్ లేదు.. నువ్వు ఎమ్మెల్యే వా జోకర్ వా.. అంటూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెడికల్ కాలేజీ నేను తీసుకువచ్చానని ఇంకా టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని అబద్ధాలు ప్రచారం చేసుకుంటూ నియోగవర్గ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 33 జిల్లాలకు ప్రభుత్వం మెడికల్ కళాశాలలు మంజూరు చేశారని ఇందులో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాత్ర ఏమాత్రం లేదని మెడికల్ కళాశాలకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జగిత్యాల మెడికల్ కళాశాల భవనం ఏనుబై శాతం పూర్తయిందన్నారు.కేవలం కాంట్రాక్టు బిల్లులు కాంట్రాక్టు పనుల కోసమే కాంగ్రెస్తో కలిసి బ్రోకర్ పని చేస్తున్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. కోరుట్ల ప్రజలు జగిత్యాల దవాఖానకు వస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కనీస కామన్ సెన్స్ లేకుండా మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కు నడుము నొప్పి వస్తే హైదరాబాద్ దావకానకు వెళ్లడం లేదా అని ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా ప్రజలకు జిల్లా కేంద్రానికి వచ్చే హక్కు లేదా ఈ మాత్రం జ్ఞానం లేకుండా నువ్వు ఎమ్మెల్యేగా కొనసాగడం ఈ జిల్లా ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు. కేవలం ఒక డిక్టేటర్ షిప్ కోసం జిల్లా ను పూర్తిగా భ్రష్టు పట్టించావని నీలాంటి ఎమ్మెల్యే ఒకడు గవర్నమెంట్ లో ఉంటే ఆ గవర్నమెంట్ పూర్తిగా పాలవుతుందని ఇది సీఎం రేవంత్ రెడ్డి గుర్తించాలని అన్నారు.

# అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం):** సైనికుల వల్లనే నేడు మన భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న దని దేశ ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించేది వారేనని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విజయ్ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముం దు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అమర జవాన్ల చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారు చేసిన త్యాగా లను స్మరించుకుని నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విజయ్ దివస్ అనగానే అందరికి స్ఫూర్తి వస్తుందని సైనికుల యొక్క త్యాగాలు స్ఫూర్తి నింపుతుందని తెలుపుతూ, పాకిస్తాన్ చెరలో బందిగా ఉన్నటువంటి బంగ్లాదేశ్ కు విముక్తి పొందినటువంటి రోజు అని సైనికులందరికీ పౌరులందరికీ గొప్ప రోజని చెప్పారు. 1970లో కరడు కట్టిన పాకిస్తాన్ పై భారత్ సాధించిన అపూర్వ విషయం ఒకటి గుర్తు వస్తుందని ఆ విజయంతో బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, భారత అమర జవాన్ త్యాగాలు పునాదులపై బంగ్లాదేశ్ పుట్టిందని విజయ్ దివస్ భారత చరిత్రలో సువర్ణఅక్షరాలతో లిఖిం చబడినదని, భీకరంగా జరిగినటువంటి యుద్ధంలో పాక్ సైన్యం భారత్ ముందు యుద్ధం చేయలేక చేతులెత్తేసిందని చెప్పారు.ఈ సంవత్సరం 54 విజయ్ దివస్ గా జరుపుకుంటున్నామని ప్రతి ఒక్కరు వీర సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశానికి రక్షణ కవచంగా ఉండాలని కోరారు. తూర్పు పాకిస్తాన్ ప్రజలు వారిని విముక్తి చేయాలని అనేకమార్లు విన్నవించారని, వేడుకున్నారని చెప్పారు వారి యొక్క దయనీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని భారత్ పాకిస్తాన్ సైన్యంతో పోరాడి బంగ్లాదేశ్ ను విముక్తి చేసింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ ను కలిసిన కొత్తగా ఎన్నికైన సర్పంచులు



**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం):** నూతనంగా ఎన్నికైన సర్పంచులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సుడా కార్యాల యానికి వచ్చిన సర్పంచులను నరేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా సర్పంచులు గ్రామాల సమస్యలు అభివృద్ధిపై నరేందర్ రెడ్డితో చర్చించారు.జిల్లా మంత్రుల సహకారంతో, సుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుదామని ఏసమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా మా వద్దకు రావచ్చని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నరేందర్ రెడ్డి సూచించారు.సుడా చైర్మన్ ను కలిసిన వారిలో చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య,దుబ్బపల్లి సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి,ఏలబోతారం సర్పంచ్ తప్పట్ల రాజు,జూబ్లీ నగర్ సర్పంచ్ కమలాకర్,ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మీనారాయణ, బహదూరా?న్ పేట్ సర్పంచ్ గుర్రం సంధ్య తిరుపతి రెడ్డి, దుబ్బపల్లి ఉప సర్పంచ్ అల్వాల శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, వేల్పుల రవీందర్ రావు,మీసాల సాయిలు,బుర్ర గంగయ్య,దీకొండ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుది విడుత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం):** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తుది విడత ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగే విధంగా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3వ విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. తుది విడతలో ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్ మండలంలోని 108 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 2 స్థానాలు ఏకగ్రీవం కాగా 2 స్థానాలకు నామినేషన్లు రానందున 104 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 938 వార్డు సభ్యుల స్థానాలకు గాను 186 స్థానాలు ఏకగ్రీవం కాగా 8 స్థానాలకు నామినేషన్ దాఖలు కానందున 744 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో 61 వేల 252 మంది పురుషులు, 61 వేల 141 మంది మహిళలు, 6 మంది ఇతరులు మొత్తం 1 లక్ష 22వేల 429 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 1 వేయి 79 మంది పోలింగ్ అధికారులు, 1 వేయి 241 మంది ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని, 4 మండలాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు 27 మంది జోనల్ అధికారులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ నెల 17వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, మొదటి, 2వ విడతలలో జరిగిన విధంగా తుది విడత ఎన్నికలు అధికారులు సమన్వయంతో పని చేసి సజావుగా సాగేలా కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దు

## ఎన్నికలలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 16(నినాదం):** గ్రామపంచాయతీ చివరి విడత ఎన్నికలను ఆషామాషీ గా తీసుకోవద్దని, ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న దేవరకొండ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ దేవరకొండ ఆర్డిఓ, డిపిఓ,జెడ్ పి సీఈఓ లతో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించే విషయమై టెలికానారేన్స్ నిర్వహించారు. కొంతమంది ఆర్ఓల నిర్లక్ష్యం కారణంగా మొదటి, రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో అక్కడక్కడ ఇబ్బందులు తలెత్తాయని ఈ విడత అలాంటి సమస్యలు రాకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటనలో ఆర్ ఓ లు ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పోలింగ్, కౌంటింగ్ నిర్వహణలో లోపాలు కనిపిస్తే సంబంధిత ఆర్ఓ, ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీవోలు మరోసారి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రం లే అవుట్‌ను పరిశీలించుకోవాలన్నారు. ఓటింగ్ జరిగే సమయంలో పోలింగ్ బూతులో ముగ్గురికి మించి ఉండరాదని,






మహిళలు, పురుషులకు వేరువేరుగా క్యూ లైన్లు ఉండాలని ,ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీలకు దగ్గరగా ఏర్పాటు చేయవద్దని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగిసిన పిదప మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపును ప్రారంభించాలని చెప్పారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 85% వెబ్ క్యాసింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, తక్కిన వాటిలో వీడియోగ్రఫీ చేయించాలని ఆదేశించారు. కౌంటింగ్ సందరరేగా ఎక్కడ సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా రీ కౌంటింగ్ అవసరమైతే జాగ్రత్తగా నిర్వహించాలని, రిటర్నింగ్ అధికారులు స్టాచుటరీ, నాన్ స్టాట్యూటరీ మెటీరియల్ ను భద్రంగా తమ దగ్గరే ఉంచుకోవాలని ,ఎట్టి పరిస్థితుల్లో మెటీరియల్ బయటికి రాకూడదన్నారు. రీకౌంటింగ్ నిర్వహించే బాధ్యత పూర్తిగా ఆర్ ఓ నిర?యం పైన ఆధారపడి ఉంటుందని అన్నారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఫలితాల ప్రకటనలో అనవసరంగా జాప్యం చేయవద్దని చెప్పారు. స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ మెటీరియల్ పూర్తిగా వారి కస్టడీలో ఉంచుకోవడం ఆరో బాధ్యత అని తెలిపారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ సవ్యంగా నిర్వహించేందుకు జిల్లాలోని ఇతర ఆర్డీవోలతోపాటు, స్పెషల్ అధికారులు ,జిల్లా అధికారు లను సైతం ఆయా మండలాలకు నియమించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రెవెన్యూ. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,జెడ్పిసిఈఓ శ్రీనివాసరావ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొత్తగూడెం ప్రజలకు రుణపడి ఉంటా..

## సర్పంచ్ తేజవత్ వెంకటేశ్వర్లు



**కోదాడ/అనంతగిరి(నినాదం):** కొత్తగూడెం గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటేశ్వర్లు 90 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. గ్రామ ప్రజలు విశ్వాసంతో తనను ఆదరించి గెలిపించినందుకు ప్రతి ఓటరుకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.అలాగే పేదల సంక్షేమం, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తానని, రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి న్యాయం చేసే పాలన అందిస్తానని తెలిపారు. కొత్తగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పెద్దలు, యువత, మహిళల సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన గొండ్రియాల సర్పంచ్



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియల గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లచ్చయ్య భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. టిడిపి, బీజేపీ నేతలు మద్దతు ఇవ్వడంతో లచ్చయ్య గెలుపు మరింత బలపడింది.ఎన్నికల్లో విజయం అనంతరం సర్పంచ్ లచ్చయ్య మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా లచ్చయ్య మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే సహకారంతో గొండ్రియల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# 21న టాప్రా జిల్లా మహాసభ

**మిర్యాలగూడ, డిసెంబర్ 16(నినాదం):** ఈనెల 21న నల్లగొండ జిల్లా టాప్రా మహాసభ జరగనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్ చంద్ర, శ్యాంసుందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి పి.కృష్ణమూర్తి మాజీ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, టాప్రా నాయకులు జనార్దన్ రెడ్డి హాజరుకానున్నట్లు వారు తెలిపారు. మిర్యాలగూడలో జరిగే మహాసభ సమస్యలపై చర్చించనున్నట్లు పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకున్నట్లు వారు తెలిపారు. పెన్షనర్ల సమస్యలు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 5 డిఏలు, పిఆర్సి లేదు, 2024 నుండి రిటైరైన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఈనాటికీ రానటువంటి పెన్షన్ బెనిఫిట్స్, మెడికల్ రీయంబర్స్మెంట్, ప్రతి జిల్లాలో ఒక వెల్నెస్ సెంటర్ ప్రారంభించాలని, నగదు రహిత ఆరోగ్య కార్డు ఇప్పించాలని, తదితర కోర్కెల మీద కూలంకషంగా చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహాసభలు విజయవంతం చేయాలని కోరారు.

# ఇంటర్మీడియట్ ఉచిత విద్యకు టాలెంట్ టెస్ట్



**మిర్యాలగూడ, డిసెంబర్ 16(నినాదం):** హైద్రాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెన్స్ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశానికి ఈ నెల 15 నుండి 15 జనవరి వరకు దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జకాత్ ట్రస్టు నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ఎండీ. నిరంజన్ అలీ విలేఖరులకు తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్యానందిస్తారని బైపిసి, ఎంపిసి, ఎంఇసి కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. 2 సంవత్సరాల ఇంటర్ విద్యతో పాటు నిట్, నీట్, జెఇఇ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల పేద ముస్లిం, ముస్లిమేతర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 9866550886కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# డా.ఎ.యస్.రావు పరీక్షలో జయ ప్రభంజనం



**కోదాడ/నినాదం:** ఐఐటి ఫౌండేషన్‌కు కొలమానంగా పరిగణించబడుతున్న డా. ఎ.యస్.రావు అవార్డు కౌన్సిల్ 35వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ కోదాడకు చెందిన జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు తెలంగాణలో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా 10 ర్యాంకులు సాధించారని కరస్పాండెంట్ జయ వేణు గోపాల్ మంగళవారం తెలిపారు.9వ తరగతి టి. వర్షిణి, ఎ. లిఖిత ప్రియ, యమ్. తూర్విక, ఎస్ కే. మిన్హాజ్, టి. నేహా, ఎస్కె. అష్రఫ్,10వ తరగతి ఎస్కె. అబ్దుల్ ముసావ్విర్, ఎస్. సోమసాకేత్ జి. లలితాదిత్య, పి. వికాస్ అర్హత సాధించారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జె. పద్మ, బి. జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు.తమ యొక్క అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ప్రతిష్ఠాత్మక ఐ.ఐ.టి.లలో కూడా ప్రవేశాలు సాధించగలరని తెలిపారు.తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమల్లో..

# మహబూబాబాద్ జిల్లాను అగ్రభాగాన నిలపాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



**మహబూబాబాద్ డిసెంబర్ 16(నినాదం):** మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణుల నమోదు మొదటి త్రైమాసికంలోనే చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే చికిత్స తీసుకునేలా ప్రోత్సహించాలని, రక్త హీనత వున్న గర్భిణులను గుర్తించి ఐరన్ మాత్రలను వాడించాలని, జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ గర్భిణుల సమావేశంలో సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల ఇంటిలోని పెద్దవారికి సాధారణ ప్రసవం వల్ల కలిగే ప్రయోజనాలపైన అవగాహన కలిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణలో భాగం గా 30 సంవత్సరాలు పై బడిన వారందరిని రక్తపోటు, దయబెటిస్ వ్యాదుల పైన స్క్రీనింగ్ చేసి గుర్తించిన వారికి చికిత్స అందించాలని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ఉప కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి, జిల్లా జనరల్ హాస్పిటల్ లోని సైకియాట్రిస్ట్ డాక్టర్ వద్దకు రిఫర్ చేయాలని పేర్కొన్నారు. సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పుట్టిన శిశువు లందరికి సంపూర టీకాలను అంధించాలని, కీటక జనిత వ్యాధులపైన ప్రత్యేక శ్రద్ధ వహించి నివారణ చర్యలను చేపట్టాలని, క్షయవ్యాధి నివారణలో భాగంగా అనుమానితులందరికి తెమడ పరీక్షలు చేయించాలని, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స అంధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎంహెచ్‌వో డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుమన్ కల్యాణ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిపిఎంఓ వాల్య, సిహెచ్ఓ సక్కుబాయ్, ఆరోగ్య విద్యా బోధకులు రాజు, పురుషోత్తమ్, శారద, హెచ్ఈఓ లు స్వామి, లోక్య, డిపిఓ ఎన్‌హెచ్ఎం నీలోహన, సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.

# తుది విడత ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## మహబూబాబాద్ ఎస్పీ శబరీష్



**మహబూబాబాద్, డిసెంబర్ 16(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 163 BNSS (144 సెక్షన్) అమలు, పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వద్ద పటిష్ట భద్రత. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియో గించుకువాలన్నారు. ఎన్నికల విధులో ఉన్న సిబ్బంది అలసత్వం వహించవద్దు అని మహబూబాబాద్ జిల్లా ఎస్పి డా.శబరీష్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, కురవి, సీరోల్, మరిపెడ, గంగారం, కొత్తగూడ మండలాలలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా (05) డిఎస్పీలు, (15)సీఐలు, (50) మంది ఎస్.ఐలు సుమారు 1000సిబ్బందితో పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా డా. శబరీష్ తెలిపారు. ప్రతి మండలానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పి సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# మూడో విడత ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నాం

## ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 16(నినాదం):** నల్లగొండ జిల్లాలో మూడవ విడత గ్రామ పం చాయితీ ఎన్నికలకు ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు చోటు చే సుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పా టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చం ద్ర పవార్ తెలిపారు.మంగళవారం దేవరకొండలో సిబ్బం దికి ఎన్నికల విధులపై బ్రీఫింగ్ కా ర్యక్రమంలో మాట్లాడుతూ 17 వ తేదీన మూడో విడత దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ, చింతపల్లి, కొండమల్లేపల్లి, డిండి, చందంపేట, గుడిపల్లి, గుర్రంపోడు, నేరేడుకొమ్ము, పి.ఏ పల్లి, మొత్తం 9 మండలాల్లోని 269 గ్రామ పంచాయితీలలో 2206 పోలింగ్ కేంద్రాలలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపద్యంలో ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సుమారు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డీఎస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్క డికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు వి వరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పో లింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందన్నారు. సిబ్బంది అంతా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

## సర్పంచ్ నల్లా భూపాల్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం చనుపల్లి గ్రామ అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ప్రజలందరూ భాగస్వా మ్యం కావాలని సర్పంచ్ నల్లా భూపాల్ రెడ్డి కోరారు. మంగళవారం గ్రామంలో నీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం బోర్ వేయించారు. ప్రతి ఇంటికి ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తామని ఆయన స్పష్టం చేశారు... ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని అందరం కలిసి అభివృద్ధివైపు అడుగుల వేద్దామన్నారు... ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు కొంతమంది చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆ చర్యలను చట్ట ప్రకారమే ఎదుర్కొంటామన్నారు.

# ఎన్నికల నియమావళి ప్రకారం రెమ్యూనరేషన్ ఇవ్వండి





## విధులకు వెళ్లకుండా నిరసన తెలిపిన పోలింగ్ సిబ్బంది

### కలెక్టర్‌తో మాట్లాడి

### పరిష్కరించిన ఎంపీడీవో రవీంద్రనాథ్

**మహాదేవపూర్, డిసెంబర్ 16, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల్లో మహదేవపూర్ మండల కేంద్రంలో పోలింగ్ సిబ్బంది నిరసన తెలిపారు. ఎన్నికల నియమవళి ప్రకారం తమకు రావలసిన రెమ్యూనరేషన్ అందించాలని డిమాండ్ చేస్తూ సాయంత్రం 4 గంటల వరకు విధులకు వెళ్లకుండా అధికారుల వద్ద నిరసన తెలిపారు. అంతేకాకుండా అర్ధరాత్రి వరకు తాము వీధుల్లో ఉంటున్నామని తమ గమ్యస్థానాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని, ఎన్నికల విధులు నిర్వహించిన వారికి మరుసటి రోజు ఓడి అందజేయాలని వారు అధికారుల వద్ద డిమాండ్ చేశారు. ఇతర జిల్లాలలో 2500 రూపాయలు రెమ్యూనరేషన్ ఇస్తుండగా ఈ జిల్లాలో 1500 రూపాయలు ఎలా ఇస్తున్నారని అధికారులను నిలదీశారు.

దీంతో జిల్లా అసిస్టెంట్ పోలింగ్ అధికారి ఎంపీడీవో రవీంద్రనాథ్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి 2000 రూపాయలు రెమ్యూనరేషన్ అందిస్తామని తెలిపిన మరో 500 రూపాయలు తమకు పెంచాలని డిమాండ్ చేస్తూ మరికొంతసేపు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సముదాయించడంతో మండలంలోని 162 పోలింగ్ స్టేషన్లకు 473 మంది సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు బయలుదేరి వెళ్లారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్ తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట డిసెంబర్ 16 (నినాదం) :** వరంగల్ జిల్లాలో 3వ విడతలో బుధవారం నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పటిష్ఠంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో, నెక్కొండ లోని మహేశ్వరి గార్డెన్స్ లో, ఖనాపూర్ లోని జెడ్పిహెచ్ఎస్ లో, చెన్నారావుపేట ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందరరేగా పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ విధానం, భద్రతా ఏర్పాట్లు, సిబ్బందికి కల్పించిన సౌకర్యాలను వేర్వేరుగా మండలాలవారిగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ?ంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితాలు, ముద్రలు, ఫారాలు తదితర ఎన్నికల సామాగ్రి సమయానికి, పూర్తి స్థాయిలో అందేలా చూడాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సమయంలో గందరగోళం లేకుండా క్రమబద్ధంగా నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసేలా సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు, అవసరమైన చోట వైద్య సిబ్బంది, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, సుమా, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారులు ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేగ బాబు, దేగ కొండయ్యకు సన్మానం

## గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా


### గ్రామ సర్పంచ్ నకిరికంటి వీరభద్రమ్మ ఎల్లయ్య



**కోదాడ/నినాదం:** కోదాడ పట్టణంలోనీ దేగ బాబు నివాసంలో మంగళవారం అనంతగిరి గ్రామ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్ , ధర్మ సమాజ్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేసి గెలిచిన నకిరికంటి వీరబద్రమ్మ యల్లయ్య లు దేగ బాబు -లక్ష్మి , దేగ కొండయ్య - అరుణకి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేగబాబు ,కొండయ్య అనంతగిరి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో సహాయ సహకారాలు అందించి 350 ఓట్ల మెజార్టీ గెలుపు అందించారు వారి సేవకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో దేగ కొండయ్య , కొండపల్లి వాసు సూచనల మేరకు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి శ్రీను, కొత్తపల్లి భిక్షం, నకిరికంటి సురేష్ నకిరికంటి నారాయణ ,గణేష్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులకు పోలీసుల భారీ బందోబస్తు


## • జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్



**మహాదేవపూర్, డిసెంబర్ 16,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో జరిగే మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ నుండి భారీ బందోబస్తు నిర్వహిస్తున్నామని జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ తెలిపారు. మంగళవారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో జరిగే ఎన్నికలు శాంతియుతంగా జరుపుటకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలకు 200 మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు.ఎన్నికల్లో నాలుగు అంచెల బందోబస్తు ఉంటుందని మొదట స్టాటిక్ బందోబస్తు,రూట్ మొబైల్స్ ఫోర్స్ స్ట్రైకింగ్ ఫోర్స్. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఉంటాయని మండలంలో 18 గ్రామపంచాయతీలో కొన్ని సమస్యత్మక గ్రామాలుగా గుర్తించామని ఆయా గ్రామాలలో అదనపు పోలీస్ బందోబస్తు నిర్వహిస్తారని అన్నారు. నేడు జరిగే ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు ఉంటుందని అనంతరం కౌంటింగ్ ఉపసర్పంచ్ ఎన్నిక శాంతియుతంగా జరగడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బందోబస్తులో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు చిట్యాల సిఐతో పాటు సీఐ ర్యాంకు గల మరో నలుగురు అధికారులు ఉంటారని అలాగే ఎస్సై ర్యాంకు అధికారులతో భారీ బందోబస్తు ఉంటుందని తెలిపారు.ఆయన వెంట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు పవన్ కుమార్ సాయి శశాంక్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మనిగిల్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

## సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 16 (నినాదం):** మనిగిల్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. పలుస శ్రీనివాస్ గౌడ్ ను ఓడించేందుకు ఎమ్మెల్యే రెండు సార్లు ప్రచారం చేయడం, నియోజకవర్గం, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. వారి పోటీకి తట్టుకొని ఈ ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించిన సందర్భంగా ఆయన పలు విషయాలను వెల్లడించారు. పోచమ్మ గుడికి రోడ్డు సౌకర్యం లేదని, సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజలకు ప్యూరిఫైడ్ నీళ్ల సౌకర్యం కల్పిస్తామని, విద్యార్థులు చదువుకునేందుకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని, దీంతోపాటు వ్యాయామం చేసుకునేందుకు జిమ్మును సమకూర్చుతామని చెప్పారు. ప్రజలు అనారోగ్యంతో వనపర్తి పట్టణానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతుంటారని, వారి సౌకర్యం కోసం ఉచిత అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నాపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు.

# ఓటమి ఎరుగని నాయకులు
# జలగం వాసుబాబు, రావుల శ్రీను

## అధినాయకుల నీడలో పెద్దగొల్లగూడెం గ్రామ పంచాయతీ
## ప్రతిష్టాత్మకంగా గెలుపును శాసించిన నాయకులు

**తమ రాజకీయ జీవితంలో కొన్ని దశబ్దాలుగా ఓటమి ఎరుగని తిరుగులేని నాయకులుగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి నేటి వరకు కూడా పెద్దగొల్లగూడెం గ్రామపంచాయతీలో అంచంచలమైన పట్టు దలతో బీఆర్ఎస్ లోనే ఉంటూ తమ పార్టీ యొక్క అభ్యర్థులను గెలిపించుకుంటున్నారు. తమ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ కంటికి రెప్పలా గ్రామాన్ని కాపాడు తున్నారు. ఈ దిశగా నేడు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై తమ అభ్యర్థిని గెలిపించి తమ సత్తా చాటుకున్నారు.**

**- దమ్మపేట, డిసెంబర్ 16 (నినాదం న్యూస్)**











### పెద్దగొల్లగూడెం గేమ్ చేంజర్స్ ఆ ఇద్దరు....

రాజకీయ జీవితంలో నాటి నుండి నేటి వరకు ఎటువంటి అవాంతరాలు ఎదురైనా తాము నిలబెట్టిన అభ్యర్థులను నిశ్శబ్ద విప్లవంతో గెలిపించగల సత్తా ఉన్న నాయకులని స్థానికులు వాసు బాబును, రావుల శ్రీనుని కొనియాడుతు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసా రిగా జరిగే స్థానిక సంస్థ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరపున గతంలో అనుభవం ఉన్నటువంటి మాజీ ఎంపీటీసీ అభ్యర్థిని నిలబెట్టి మండల మొత్తం కాంగ్రెస్ గాలివీస్తున్న తమ పంచాయతీని గెలిపించుకోవడంలో మండలంలోని ముందంజలో ఉన్నారు. ఇంతటి విజయం గురించి తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు స్వయంగా వారితో చరవాణిలో మాట్లాడి ప్రశంసలు అందించినట్లుగా సమాచారం. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసినటువంటి అభ్యర్థి సర్వశక్తులు ప్రయత్నాలు చేసినప్ప టికి వాసుబాబు, రావుల శ్రీను తుఫాను ముందు కొట్టుకు పోయారు. గ్రామ ప్రజలు అభిమానం నిండుగా ఉన్న నాయకులు, శత్రువుకు కూడా మంచి జరగాలని కోరుకునే మంచి మనసున్న మహారాజులు అని గ్రామ ప్రజలు కొని యాడారు.

### నా విజయం వెనక అ ఇద్దరే...
### సర్పంచ్ యాట్ల రాందాస్

ఈ సందర్భంగా పెద్దగొల్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ యాట్ల రాందాస్ మాట్లాడుతూ నా విజయం వెనక సింహం లాంటి జలగం వాసుబాబు, రావుల శ్రీను ఉన్నారని, నేడే కాదు వాళ్ళ అండదండలతో గ్రామ పంచాయతీ ఎప్పుడు సుభిక్షంగా ఉంటుందని, వారి దీవెనలు ఉన్నంతవరకు ఏ అభ్యర్థి అయిన నూటికి నూరు శాతం గెలిపిస్తారని ఆయన అన్నారు. అంతేకాకుండా నైతిక విలువలతో ఎవరు ఎంత కష్టంలో ఉన్న పార్టీలకు అతీతంగా మేము ఉన్నాం అంటూ ముందుంటూ పేద ఎస్టీ ప్రజానీకానికి నేటి వరకు కూడా సొంత ఖర్చులతో వారి కష్టాన్ని తమ కష్టంగా భావించి తీరుస్తున్నందున వారికి ఈరోజు ఇంతటి ఘన కీర్తి లభించిందని స్థానిక యువకులు విజయోత్సవ ర్యాలీలు జరుపుకున్నారని అయన తెలిపారు. ఇద్దరికీ రాజకీయ అనుభవంలో దిట్ట అని, ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా విజయం తమవైపు మలుచుకోగల సత్తా ఉన్న నాయకులు మండ లంలోనే కాదు నియోజకవర్గంలోనే వారి ఇద్దరికీ ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ఈ దిశలో నేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎంతటి హంగులు చేసినా ఒక్క సైగతో శాసనాన్ని తిరగరాసిన ఘనత వారికి దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. పెద్దగొల్లగూడెం గ్రామపంచా యతీ పరిధిలో వృద్ధుల దగ్గర నుండి నేటి యువతరం వరకు ఒక్క మాట మీదే ఉన్నారు అంటే అది వాసు బాబు, శ్రీనుల గొప్పతనమని నేడు గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచ్ యాట్ల రామదాసు కొనియాడారు. గతంలో కూడా వారు వెంట ఉండి తమకు ఎన్నో విజయాలు అందించారని ప్రభుత్వం కానీ పక్షంలో కూడా కేవలం ఒక్క మాటతో గెలుపు సాధ్యమైం దని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. ఇది ఒక బీఆర్ఎస్ పార్టీ విజయం కాదని వారిద్దరి విజయమని ఈ సందర్భంగా యువత బాణాసంచా కాల్చుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

### ఉపసర్పంచ్ గా ముత్తిని రామకృష్ణ...

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ నుండి 8 వ వార్డు అభ్యర్థిగా పోటీలో నిలిచిన ముత్తిని రామకృష్ణ తన ప్రత్యర్థి పై అత్యధిక ఓట్ల మెజారిటీ తో గెలిపొందారు. యువకుడు ఉత్సాహవంతుడు, పార్టీ విధివిధానాల్లో చురుక్క పాల్గొనే ఆయన్ను ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి తనకు ఉపసర్పంచ్ పదవి ఇచ్చిన పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.




# ఎన్నికల నిర్వహణలో
# జోనల్ అధికారుల పాత్ర కీలకం





- **మూడవ విడత ఎన్నికలు విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...అదనపు**
- **కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

**మహబూబాబాద్ డిసెంబర్ 16(నినాదం):**

సోమవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, లతో కలిసి పంచాయతీ ఎన్నికలు -25, మూడవ విడత ఎన్నికల జరిగే (6) డోర్నకల్, కురవి, సిరోలు, మరిపెడ, కొత్తగూడ, గంగారం మండలాల జోనల్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి, రెండవ విడతలలో అందరూ సమన్వ యంతో కలిసి పని చేసి విజయవంతం చేయడం జరిగిందన్నారు,మూడవ విడత అదేవిధంగా కమిషన్ సూచించిన ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, యంత్రాంగం ప్రోటోకాల్ ప్రకారం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిం దని, అందరూ వారికి సూచించిన ప్రకారం జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఆరు మండలాలకు (13) మంది జోనల్ అధికారులను నియమిం చడం జరిగిందని, వారు అత్యంత కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, మండల ప్రత్యేక అధికారులు,రిట ర్నింగ్ అధికారులు,రూట్ అధికారులు, ఎంపీడీఓ,ఎన్నికల సిబ్బంది తో సమన్వ యంతో పనిచేయాలని,పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్ల లో అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా ముందస్తుగా సరి చూసుకో వాలని, బ్యాలెట్, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్లలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన వసతి, త్రాగునీరు, టెంట్స్ చైర్స్ సదుపా యాలు కల్పించాలని సూచించారు.అనం తరం జిల్లా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ కుమార్, జోనల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు,ఈ సమావేశంలో (13) మంది జోనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# శివ రాజ్‌కుమార్, ఉపేంద్రల మల్టీస్టారర్ చిత్రం 45

కన్నడ అగ్ర నటులు శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ చిత్రం '45'. ఈ సినిమా డిసెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, ఉపేంద్రతో పాటు రాజ్ బి. శెట్టి కూడా ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. సినిమా విభిన్నమైన కథాంశంతో, ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ కు అధిక ప్రాధాన్యం ఇస్తూ రూపొంది నట్టు స్పష్టమవుతోంది. ఉపేంద్ర తన గత చిత్రాల మాదిరిగానే ఇందులోనూ ఒక డిఫరెంట్, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించ నున్నట్లు సమాచారం. ఈ చిత్రం డిసెంబరు 25న క్రిస్మస్ కానుకగా విడుదల కానుండగా తెలుగు ప్రేక్షకుల కోసం ఈ చిత్రాన్ని వారం ఆలస్యంగా, జనవరి 1న కొత్త సంవత్సరం కానుకగా విడుదల చేయనున్నారు.





# ఓజీ విజయంతో పవన్ ఖుషీ

## డైరెక్టర్ సుజిత్‌కు కారు బహుకరణ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు చాలా రోజుల తర్వాత బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత పవన్‌కి ఓజీ రూపంలో బ్లాక్ బస్టర్ రావడంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం.. నటుడు పవన్ కళ్యాణ్ చిత్ర దర్శకుడు సుజిత్ కు అద్భుతమైన బహుమతిని అందించారు. 'ఓజీ' సాధించిన అద్భుత విజయానికి సంతోషించిన పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజిత్‌కు లగ్జరీ కారుని బహుమతిగా ఇచ్చారు. ప్రముఖ కార్ల కంపెనీ లాండ్ రోవర్‌కి చెందిన రేంజ్ రోవర్ లగ్జరీ కారుని సుజిత్‌కి గిఫ్ట్‌గా ఇచ్చాడు. కాగా ఈ విషయాన్ని సుజిత్ ఎక్స్ వేదికగా పంచు కున్నాడు. నేను అందుకున్న బహుమతుల్లో ఇది అత్యుత్తమమైనది. మాటల్లో చెప్పలేనంత ఆనందంగా, కృతజ్ఞతతో నిండిపోయాను. నా అత్యంత ప్రియమైన ఓజీ, కళ్యాణ్ గారి నుండి లభించిన ఈ ప్రేమ, ప్రోత్సాహం నాకు అన్నిటికంటే ముఖ్యం. చిన్ననాటి నుంచి ఆయన అభిమానిగా మొదలై ఈ ప్రత్యేక క్షణం వరకు? ఇది నిజంగా అద్భుతం. జీవితంలో ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటాను అంటూ సుజిత్ రాసుకోచ్చాడు.



# రౌడీ జనార్ధన్‌గా వస్తోన్న విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోల దర్శకత్వంలో 'రౌడీ జనార్ధన్' పేరుతో ఓ చిత్రం రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఈనెల 18న దిల్‌రాజు పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించి విజయ్ డబ్బింగ్ పూర్తి చేసినట్లు తెలిసింది. ఇది కోనసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. దీంట్లో ఓ అందమైన ప్రేమకథ మిళితమై ఉంటుంది. విజయ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అల రించనున్నారు.




# నా పెళ్లిపై అసత్య ప్రచారాలెందుకు?

## నటి మెహరిన్ ఘాటు వ్యాఖ్యలు

తన పెళ్లి వార్తలపై అసత్య కథనాలపై నటి మెహరిన్ తీవ్రంగా స్పందించారు. తన పెళ్లంటూ ఆర్టికల్ రాసిన ఓ మీడియా సంస్థపై నటి మెహరీన్ అసహనం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా ఇలాంటి వ్యవహారాలపై మౌనంగా ఉన్నా, ఇప్పుడు మాట్లాడక తప్పడం లేదన్నారు. నేను ఎవరినీ వివాహం చేసుకోలేదు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న ప్పుడు ప్రపంచానికి చెబుతా.. అంతేగానీ తన పెళ్లి గురించి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. హరియాణాకు చెందిన భవ్యా బిష్ణోయ్‌తో మెహరీన్ నిశ్చితార్థం జరిగినా అనివార్య కారణాల వల్ల పెళ్లి రద్దు అయింది. 2022లో వచ్చిన 'ఎఫ్ 3' తర్వాత ఆమె నటించిన తెలుగు సినిమా 'స్పార్క్'. కోలీవుడ్‌లోనూ ఒక్క సినిమాలోనే (ఇంద్ర) నటించారు. ప్రస్తుతం కన్నడలో ఓ చిత్రం చేస్తున్నారు. కెరీర్‌లో గ్యాప్‌పై ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. గ్యాప్ కావాలని తీసుకోలేదని, 'ఎఫ్ 3' తర్వాత చేసిన 'సుల్తాన్ ఆఫ్ దిల్లీ' వెబ్‌సిరీస్ కోసం ఎక్కువ సమయం కేటాయించానని తెలిపారు.

# అమెజాన్‌లోకి రష్మిక థామా మూవీ



మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన హారర్ మూవీస్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా కాంబోలో దీపావళి సీజన్‌లో ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ చిత్రం థామా . మ్యాడ్‌డాక్ హారర్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలై మిక్సడ్ టాక్ తెచ్చుకుంది. తెలుగులో కూడా డబ్బింగ్ అయిన ఈ చిత్రానికి యావరేజ్ టాక్ వచ్చింది. ఆ తర్వాత థామా పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో ఇటీవలే రెంటల్ బేసిస్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రాన్ని ఇక ఉచితంగా చూసేయొచ్చు. థామా అమెజాన్ సబ్ స్క్రైబర్లకు ఉచితంగా అందు బాటులో ఉంది. హిందీ, తెలుగు ఆడియోతోపాటు ఇంగ్లీష్ సబ్ టైటిల్స్ తో వీక్షించవచ్చు. ఆదిత్య సర్పోట్‌దర్ డైరెక్టర్ చేసిన ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్దిఖీ, పరేశ్ రావల్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సచిన్ జిగర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. మలైకా అరోరా, నోరా ఫతేహి, వరుణ్ ధవన్ కామియో రోల్స్‌లో నటించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787